Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్: మహ్మద్ షఫీ అహ్మద్




తిరుమలలో భారీ వర్షం


IRS PUBLICATIONS

irspublications12@gmail.com



బుధవారం 16 అక్టోబర్ 2024 తిరుపతి

సంపుటి 1 సంచిక 122 పేజీలు 08 వెల: రూ.6.00

Published from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## నవంబరు 22న 'మహా' ఎన్నికలు

### 23న లెక్కింపు.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఈసీ

- 288 స్థానాలకు ఒకే దశలో పోలింగ్
- ఝార్ఖండ్‌కు 2 దశల్లో.. నవంబరు 13, 20 తేదీల్లో..
- దేశవ్యాప్తంగా 48 అసెంబ్లీ, 2 లోక్‌సభ
- నియోజకవర్గాలకూ ఉప ఎన్నికలు




**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల భేరీ మోగింది. హరియాణా ఎన్నికల పర్వం ముగిసి, వారం కూడా గడవకముందే కేంద్ర ఎన్నికల సంఘం మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటిం చింది. మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్ వెల్లడించారు. ఝూర?ండ్‌లో రెండు దశల్లో (నవంబరు 13, 20 తేదీల్లో) ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను నవంబరు 23న ప్రకటిస్తారు. కాంగ్రెస్ నేత రాహుల్ రాజీనామా చేయడం వల్ల ఖాళీ అయిన వయనాడ్ (కేరళ)తో పాటు నాందేడ్ (మహారాష్ట్ర) లోక్‌సభ స్థానాలు, 48 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబరు 13, 20న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నవంబరు 23న ఓట్ల లెక్కింపు జరగనుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబరు 26న, ఝార్ఖండ్ అసెంబ్లీ గడువు 2025 జనవరి 5న

- మిగతా 2లో..

### అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో

## పెరుగుతున్న అనిశ్చితి !




**వాషింగ్టన్-సూర్య వాస్తవం**

అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబరు 5న జరగనున్నాయి. ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు పోటీ పడుతున్న ఈ ఎన్నికల్లో పోలింగ్ జరిగే తేదీ దగ్గరపడుతున్న కొద్దీ అనిశ్చితి పెరుగుతోంది. ఎవరు గెలుస్తారనే విషయంలో ఉత్కంఠ నెలకొంటోంది. ట్రంప్ కన్నా హారిస్ ఆధిక్యతను కొనసాగిస్తున్నారని తాజాగా నిర్వహించిన పోల్‌లో వెల్లడైంది. కానీ అనూహ్యమైన రీతిలో తానే గెలుస్తానంటూ తనకు అనుకూలంగా వున్న అంశాలను రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ పేర్కొంటున్నారు. సెప్టెంబరు 29, అక్టోబరు 6 మధ్య జరిగిన న్యూయార్క్ టైమ్స్, సియనా కాలేజ్ పోల్‌లో కమలా హారిస్‌కు 49, ట్రంప్‌కు 46 శాతం ఓట్లు లభించాయి. ఈ

- మిగతా 2లో..

### విజయవంతంగా

## పల్లెపండుగ

- అభివృద్ధి పనులతో గ్రామాల్లో మళ్లీ వెలుగులు
- డిప్యూటీ సీఎం పవన్‌ను అభినందించిన చంద్రబాబు



**అమరావతి-సూర్య వాస్తవం**

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశించిన పల్లె పండుగ కార్యక్రమం విజయవంతంగా సాగుతుండటం ఆనందం కలిగిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకొచ్చిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు అభినందనలు తెలిపారు. రూ.4,500 కోట్ల ఖర్చుతో చేస్తున్న అభివృద్ధి పనులు గ్రామాల్లో ఉపాధి కల్పిస్తూ పల్లెల్లో మళ్లీ వెలుగులు తెలుస్తున్నాయని బుధవారం ట్వీట్ చేశారు. రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పల్లెల్లో సంతోషాలు నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పేందుకు సంతోషిస్తున్నామన్నారు.

### జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా నేడు

## ఒమర్ అబ్దుల్లా ప్రమాణం



**న్యూఢిల్లీ-సూర్య వాస్తవం**

ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కాశ్మీర్ తొలి ఎన్నికైన ప్రభుత్వం బుధవారం కొలువుదీరనుంది. జమ్మూకాశ్మీర్ పదో ముఖ్యమంత్రిగా, విభజిత జమ్మూకాశ్మీర్ తొలి ముఖ్యమంత్రి ఒమర్

- మిగతా 2లో..

## జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రుల నియామకం

### - పవన్‌కల్యాణ్, నారా లోకేష్‌కు మినహాయింపు

**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రులను నియమిం చింది. ఈ మేరకు ప్రణాళికా శాఖ జిఓ ఎంఎస్ నెంబరు 3ను మంగళవారం విడుదల చేసింది. కొందరు మంత్రులను రెండు జిల్లాలకు ఇన్‌ఛార్జిలుగా నియమించగా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌లకు మాత్రం ఏ జిల్లాలను కేటాయించలేదు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడును పార్వతీపురం మన్యం, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రిగా నియమించారు. విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను పశ్చిమ గోదావరి, పల్నాడు జిల్లాలకు, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాలకు, జలవనరుల శాఖ

- మిగతా 2లో..

### ముస్లిం సామాజికవర్గం

## అభివృద్ధికి అడుగులు

### - మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి



**అమరావతి-సూర్య వాస్తవం**

హజ్ యాత్రికులపై టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమంటూ అబద్దాల పునాదిపై సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న సాక్షి దిన పత్రికలో తెలుగుదేశం ప్రభుత్వమే లక్ష్యంగా కథనాలు రాయడంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డరు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారూఖ్ షిబ్లి . ఈ సందర్భగా మీడియా తో ఆయన మాట్లాడుతూ విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ రావడానికి ప్రధాన కారకులు నారా చంద్రబాబు నాయుడు గత రెండు సంవత్సరాల్లో 2495 హాజీలు గన్నవరం విమానాశ్రయం నుంచి వెళ్ళడం రికార్డు అని అబద్ధపు రాతలు రాసి ముస్లింలను తప్పుదోవ పట్టిస్తున్నారు. అప్పటి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సర్కారు నిర్లక్ష్య ధోరణి వల్ల మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల కంటే 85000 రూపాయలు ప్రతి

- మిగతా 2లో..

## ముదురుతున్న వివాదం !

- సాక్ష్యాధారాలు లేకుండా మాటలేంటి?
- తీవ్రంగా వ్యతిరేకించిన భారత్
- భారత్‌పై ఆంక్షలను పరిశీలిస్తున్నామన్న కెనడా



**న్యూఢిల్లీ, ఒట్టావా-సూర్య వాస్తవం**

భారత్, కెనడా మధ్య రోజు రోజుకు దౌత్య వివాదం ముదురుతోంది. ఖలిస్తానీ తీవ్రవాది నిజ్జర్ హత్య కేసులో ఎలాంటి ఆధారాలు ఇవ్వకుండా కెనడా నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని భారత ప్రభుత్వం విమర్శించింది. ఈ కేసులో సాక్ష్యాధారాలను పంచుకున్నామంటూ కెనడా చేసిన వ్యాఖ్యలను తోసిపుచ్చింది. భారత ఏజెంట్లకు కెనడాలోని క్రిమినల్ గ్యాంగ్‌లకు ముడిపెడుతూ ట్రూడే ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తీవ్రంగా విమర్శించింది. కెనడా జాతీయులను లక్ష్యంగా చేసుకుని కోవర్ట్ కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ట్రూడే

- మిగతా 2లో..

## జగన్ ప్యాలెస్ గేట్లకు 12.85 కోట్లు

### - టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం



**అమరావతి-సూర్య వాస్తవం:** తాడేపల్లి ప్యాలెస్ గేట్ల కోసం గత ముఖ్యమంత్రి జగన్ ప్రజాధనం రూ.12.85 కోట్లను దుర్వినియోగం చేశారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి


సూర్య వాస్తవం దినపత్రికలో ని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత

- సామూహిక అత్యాచార ఘటనలో 48 గంటల్లో నిందితుల అరెస్టు
- హోంశాఖ మంత్రి అనిత

**అమరావతి-సూర్య వాస్తవం**

రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. అత్యాచారాలు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏమాత్రం వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. సచివాలయంలో డిజిపి ద్వారకా తిరుమలరావు, లా అండ్ ఆర్డర్ ఐజి శ్రీకాంత్‌తో కలిసి మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ తరచూ సిఎం చంద్రబాబు.. డిజిపి, పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ నెల 12న శ్రీసత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం బాధాకరమన్నారు. అయితే ఈ కేసుకు సంబంధించిన నిందితులను 48 గంటల్లోనే పట్టుకుని

- మిగతా 2లో..



# జిల్లాలకు ఇన్‌ఛార్జి మంత్రుల నియామకం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి నిమ్మల రామానాయుడును తూర్పుగోదావరి, కర్నూలు జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులుగా నియమించారు.

శ్రీకాకుళం– కొండపల్లి శ్రీనివాస్
విజయనగరం– వంగలపూడి అనిత
పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ– అచ్చెన్నాయుడు
విశాఖపట్నం– డోలా బాలవీరాంజనేయస్వామి
అల్లూరి సీతారామరాజు– గుమ్మిడి సంధ్యారాణి
అనకాపల్లి– కొల్లు రవీంద్ర
కాకినాడ– పొంగూరు నారాయణ
తూర్పుగోదావరి– నిమ్మల రామానాయుడు
ఏలూరు– నాదెండ్ల మనోహర్
పశ్చిమగోదావరి, పల్నాడు– గొట్టిపాటి రవికుమార్
ఎన్టీఆర్– సత్యకుమార్ యాదవ్
కృష్ణా– వాసంశెట్టి సుభాష్
గుంటూరు– కందుల దుర్గేష్
బాపట్ల– కొలుసు పార్థసారథి
ప్రకాశం– ఆనం రామనారాయణరెడ్డి
నెల్లూరు– ఎన్ఎండీ ఫరూక్
నంద్యాల– పయ్యావుల కేశవ్
అనంతపురం– టీజీ భరత్
శ్రీసత్యసాయి, తిరుపతి– అనగాని సత్యప్రసాద్
వైఎస్ఆర్– ఎస్.సవిత
అన్నమయ్య– బీసీ జనార్దన్‌రెడ్డి
చిత్తూరు– మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

---

## మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత

(మొదటిపేజీ తరువాయి)

రిమాండ్‌కు పంపామన్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై, తిరుమలలో బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసే పనుల్లో పోలీస్ యంత్రాంగమంతా నిమగ్నమై ఉన్నప్పటికీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సహకారంతో ఐదుగురు నిందితులను పట్టుకున్నారన్నారు. వీరిలో ఒకరు 14వ సంవత్సరం నుంచే పలు అత్యాచార కేసులు, దొంగతనాల్లో ప్రమేయం ఉన్న నేరచరితుడున్నాడని, అతనిపై 37 కేసుల వరకు నమోదైనట్లు వెల్లడించారు. అలాగే బాపట్ల జిల్లాలో ఓ మహిళపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన కేసుకు సంబంధించిన నిందితులను 42 గంటల్లో పట్టుకున్నామన్నారు. ఈ రెండు కేసుల విషయంలో దోషులకు తక్షణమే కఠిన శిక్షలు పడేలా చూడాలనే ఉద్దేశంతో ప్రత్యేక కోర్టుకు అప్పగించి విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకనుగుణంగా హైకోర్టుకు ఒక లేఖను కూడా రాశామన్నారు. శాంతి భద్రతలను మరింత పటిష్టంగా అమలు పర్చాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్లలో సిసి కెమెరాలను పోలీస్ శాఖతో అనుసంధానం చేస్తే వెంటనే నిందితులను పట్టుకునే అవకాశం ఉంటుందన్నారు. పోలీస్ సహకారం అవసరమైన పక్షంలో 112 లేదా 100కు ఫోన్ చేయాలని హోంమంత్రి అనిత విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, అవసరమైతే వారికి భద్రత కూడా కల్పిస్తామని తెలిపారు.

## జగన్ ప్యాలెస్ గేట్లకు 12.85 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

కొమ్మారెడ్డి పట్టాభిరాం ఆరోపించారు. మంగళవారం టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పేదలకు దక్కాల్సిన సొమ్మును ఇష్టానుసారంగా తినేసి.. సొంత ఖజానాకు చేర్చుకున్నారని, మిగిలింది తన విలాసాల కోసం ఖర్చుచేశారని ఆరోపించారు. తాడేపల్లి ప్యాలెస్ చుట్టూ భారీ ఎత్తున ఇనుపకంచెను పెట్టుకున్నారని, ఈ విధంగా ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినా, దేశ ప్రధాని అయినా, దేశ అధ్యక్షుడైనా నిర్మించుకున్నారా అని ప్రశ్నించారు. జగన్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం వల్ల ఎంతో మందికి నష్టం జరిగిందన్నారు. రూ.కోట్ల విలువైన ప్రభుత్వ ఫర్నిచర్‌ను తిరిగి ఇవ్వమంటే చెక్కు రాసిస్తానని జగన్ అంటున్నారని, అయితే.. రూ.5వేల కోట్లకు చెక్కు రాయాలని పట్టాభి సవాల్ విసిరారు.

## రూ.51 కోట్లతో 423 పనులు

**భీమవరం-సూర్య వాస్తవం:** గ్రామాల్లో ఎక్కువ మొత్తం ఉపాధి హామీ పనులు చేపట్టి తద్వారా గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మంగళవారం భీమవరం మండలం కొమరాడలో పల్లె పండుగలో భాగంగా ఉపాధి హామీ నిధులు రూ.80 లక్షలతో రెండు సీసీ రోడ్ల నిర్మాణాలకు కలెక్టర్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శంకుస్థాపన చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 51 కోట్ల విలువైన 423 పనులను చేపట్టినట్టు చెప్పారు. ఉపాధి హామీ నిధులు ద్వారా గ్రామాలలో రోడ్ల సమస్య తీరనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలు కిలోమీటరు దూరంలో ఉండటం తోపాటు స్థలానికి చేరుకోవడానికి మార్గం ఇబ్బందిగా ఉండటం, సుమారు 10, 15 అడుగుల లోతుగా ఉండటం, నిర్మాణాలకు అనువుగా లేని కారణంగా ఈ స్థలాలను రద్దు చేసి వేరేచోట స్థలాల మంజూరుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు.




# నవంబరు 20న 'మహా' ఎన్నికలు!

(మొదటిపేజీ తరువాయి)

ముగుస్తున్నప్పటికీ రెండు రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈ నెల 29 వరకు గడువు ఇచ్చారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబరు 4 వరకు గడువు ఇచ్చారు. ఝార?ండ్‌లో నవంబరు 13న జరిగే స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ అక్టోబరు 25 కాగా ఉపసంహరణకు అక్టోబరు 30 చివరి తేదీ. నవంబరు 20న జరిగే స్థానాలకు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అక్టోబరు 29 కాగా.. ఉపసంహరణకు నవంబరు 1 చివరి తేదీ. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో 9.63 కోట్ల మంది ఓటర్లు, 81 అసెంబ్లీ స్థానాలున్న ఝార?ండ్‌లో 2.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 15లోపు జరగాల్సిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను కూడా ఇప్పుడే జరిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ కోరినప్పటికీ ఈసీ పట్టించుకోలేదు. నిజానికి హరియాణా ఎన్నికలను కూడా మహారాష్ట్రతో పాటే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ జమ్మూకశ్మీర్‌తో కలిపి నిర్వహించింది. జమ్మూకశ్మీర్‌లో భద్రతా సమస్యల వల్ల మహారాష్ట్రను హరియాణా నుంచి వేరు చేశామని సీఈసీ తెలిపారు.

**మహారాష్ట్రలో హోరా హోరీ**

మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్ ఎన్సీపీ, కాంగ్రెసతో కూడిన మహా వికాస్ అఘాఢీకిబీ బీజేపీ, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీతో కూడిన మహాయుతి కూటమికి మధ్య హోరాహోరీ పోరు జరగనుంది. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లు, శివసేన 56 సీట్లు గెలుచుకోగా.. ఎన్సీపీ 54, కాంగ్రెస్ 44 సీట్లు గెలుచుకున్నాయి. రాజకీయ పరిణామాలు మారి.. శివసేన కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి (మహాయుతి) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం శివసేన నుంచి ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ నుంచి అజిత్ పవార్‌లు తమ వర్గం ఎమ్మెల్యేలతో బయటికొచ్చి.. బీజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 48 సీట్లలో కేవలం 9 సీట్లే గెలుచుకోగా, మహా వికాస్ అఘాఢీ 30 సీట్లు గెలుచుకుంది. తాజాగా శిందే సర్కారులోనూ విభేదాలు బయటపడుతున్నాయి. ఈ క్రమంలో మహా వికాస్ అఘాఢీ, మహాయూతి కూటముల మధ్య హోరాహోరీ పోరు జరగనుంది. ఇక 2019లో ఝార?ండ్‌లో జేఎంఎం 30 సీట్లు, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకోగా, బీజేపీ 25 సీట్లు సాధించింది. ఈ ఎన్నికల్లో కూడా జేఎంఎం-కాంగ్రెస్ కూటమిబీ బీజేపీ మధ్య గట్టి పోటీ నెలకొననుంది. కాగా, మహారాష్ట్రలో ఎన్నికలకు అతి తక్కువ సమయం ఇచ్చారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. కేవలం 35 రోజులే సమయం ఇచ్చారని విమర్శించారు. అదేసమయంలో ప్రభుత్వం భారీగా పథకాలు ప్రకటించుకునేందుకు ఈసీ అవకాశం కల్పించిందని కాంగ్రెస్ నేత విజయ్ ఆరోపించారు. అలాగే 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఒకే దశలో ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టాలన్న ఆలోచనతోనే ఇలా చేశారని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు పన్నినా తమ కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

---

## వాయుగుండంగా బలపడిన అల్పపీడనం.. ఏపీలో వర్షాలు



**అమరావతి :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడింది. వాయువ్య దిశగా గంటకు 10 కిమీ వేగంతో వాయుగుండం కదులుతోంది. చెన్నైకి 440 కి.మీ., పుదుచ్చేరికి 460 కి.మీ, నెల్లూరుకి 530 కి.మీ దూరంలో ఉంది. వాయుగుండం గురువారం తెల్లవారుజామున చెన్నైకి దగ్గరగా పుదుచ్చేరి, నెల్లూరు మధ్య తీరం దాటే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. దీని ప్రభావంతో బుధవారం విస్తృతంగా తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయన్నారు. దక్షిణకోస్తా, రాయలసీమలో కొన్ని చోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు, పలుచోట్ల అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రేపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. తీరం వెంబడి గంటకు 40-60 కిమీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రోణంకి కూర్మనాథ్ సూచించారు.

కాగా బంగాళాఖాతంలో ఉన్న తీవ్ర అల్పపీడనం మరింత బలపడి మంగళవారం రాత్రికి వాయుగుండంగా మారింది. దీని ప్రభావంతో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాలకు ముప్పు పొంచి ఉంది. బుధవారం ఆ ఆరు జిల్లాల్లో అక్కడక్కడా కుంభవృష్టిగా, మరికొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉండడంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. నెల్లూరు, చిత్తూరు, కడప, తమిళనాడులోని చెన్నై, కాంచీపురం, తిరువళ్లూర్ జిల్లాలకు మంగళవారం రాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకూ ఆకస్మిక వరదలు సంభవిస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. ఆగ్నేయ బంగాళాఖాతంలో సోమవారం ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయవ్యంగా పయనించి మంగళవారం నైరుతి బంగాళాఖాతంలో ప్రవేశించింది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి రాత్రికి వాయుగుండంగా బలపడింది. మంగళవారం సాయంత్రానికి చెన్నైకు 500 కి.మీ. తూర్పు ఆగ్నేయంగా, నెల్లూరుకు 590 కి.మీ. ఆగ్నేయంగా కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించి 17వ తేదీ ఉదయం నెల్లూరు, పుదుచ్చేరి మధ్య తీరం దాటనున్నదని వాతావరణ శాఖ తెలిపింది. ఇది తుఫాన్‌గా మారుతుందని రెండు రోజుల క్రితం వాతావరణ నిపుణులు సూచించారు. అయితే తుఫాన్‌గా మారే అవకాశం లేదని, వాయుగుండంగానే తీరం దాటుతుందని, తరువాత దక్షిణ భారతం మీదుగా పయనించి అరేబియాసముద్రంలో ప్రవేశిస్తుందని తాజాగా అంచనా వేశారు. ఇదిలావుండగా దక్షిణ కోస్తాకు ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఆవరించిన ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. దీనికితోడు మంగళవారమే ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించడంతో బంగాళాఖాతం నుంచి తేమ మేఘాలు తీరం వైపు రావడంతో దక్షిణకోస్తా, రాయలసీమల్లో వర్షాలు కురుస్తున్నాయి. తిరుపతి జిల్లా విద్యానగర్‌లో 80.75, ఏర్పేడులో 68.25 మి.మీ. వర్షపాతం నమోదైంది.

**పెరగనున్న వర్షాలు**

తీవ్ర అల్పపీడనం నుంచి తీరం వైపు వస్తున్న మేఘాల ప్రభావంతో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు, కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడా భారీవర్షాలు కురవనున్నాయి. బుధ, గురువారాల్లో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో విస్తారంగా, ఉత్తరకోస్తాలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ ఎలర్ట్ ప్రకటించింది. అలాగే బాపట్ల, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయి. వాయుగుండం తీరం దాటే సమయంలో అంటే గురువారం నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో భారీవర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. వాయుగుండం తీరం దాటే సమయంలో దక్షిణకోస్తా తీరం వెంబడి గంటకు 40నుంచి 60కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

## ముస్లిం సామాజికవర్గం అభివృద్ధికి అడుగులు

(మొదటిపేజీ తరువాయి)

ముక్కు పిండి వసూలు చేసి ఇప్పుడు పతివ్రత కబుర్లు చెప్పడం హ్యాస్యాస్పదం అని అంతే కాకుండా నాడు హాజీలపై పడిన అదనపు భారాన్ని జగన్ రెడ్డి భరించారు అని పచ్చి అబద్ధాలు ఆడడం విడ్డూరమని అన్నారు. వాస్తవానికి పొరుగు రాష్ట్రాల ఖర్చు కంటే ధరలను అధికంగా పెంచి మరలా తానేదో భారాన్ని తగ్గించినట్టు బిల్డ్ అప్ ఇవ్వడం చూస్తుంటే వీరా ముస్లిం సామాజిక వర్గాల మంచికోరేది అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో, పెద్దలు ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రంలో ముస్లిం సామాజిక వర్గం సర్వతో ముఖాభివృద్ధి వైపుకి అడుగులు వేస్తుందని ఈ మంచి ప్రభుత్వం పై ముస్లింలకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు.

## అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పెరుగుతున్న అనిశ్చితి !

(మొదటిపేజీ తరువాయి)

పోల్‌లో 3,385మంది ఓటర్లు పాల్గొన్నారు. మార్పును తీసుకువచ్చే అభ్యర్థిగా హారిస్‌ను యువ ఓటర్లు చూస్తున్నారు. యువత వరకు చూసినట్లైతే అభ్యర్థులిద్దరి మధ్య తేడా 58 శాతం, 34శాతంగా వుంది. అదే పురుష ఓటర్లకు సంబంధించి పరిశీలిస్తే ట్రంప్ 11పాయింట్లతో ఆధిక్యతలో వున్నారు. అయితే దేశ ఆర్థిక వ్యవస్థ పట్ల ప్రధానంగా ప్రజల్లో ఆందోళన నెలకొంది. దీన్ని సక్రమంగా చక్కదిద్దగలిగే సమర్థత ట్రంప్‌కే వుందని హారిస్‌కు లేదని ఎక్కువమంది ఓటర్లు భావిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. మరోవైపు నమోదైన ఓటర్లలో, ఆఫ్రికన్ వారసత్వం కలిగిన పౌరుల్లో మెజారిటీ ప్రజలు కమలా హారిస్ వైపే మొగ్గు చూపుతున్నారు. అయితే ఆమె కచ్చితంగా మరింత మెరుగైన రీతిలో మార్పు తీసుకువస్తుందని విశ్వసించలేకపోతున్నారని ఎపి-ఎన్ఓఆర్‌సి సెంటర్ ఫర్ పబ్లిక్ అఫైర్స్ రీసెర్చ్ పోల్ వెల్లడించింది. కీలకమైన రాష్ట్రాలు, వూగిసలాట ఎక్కువగా వుండే రాష్ట్రాలు అంతిమంది ఈ పోరును నిర్ణయిస్తాయని భావిస్తున్నారు. చివరి వారాల్లో అభ్యర్థుల కార్యాచరణే ప్రధానంగా కూడా వుండనుంది.

## జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రిగా నేడు ఒమర్ అబ్దుల్లా ప్రమాణం?

(మొదటిపేజీ తరువాయి)

అబ్దుల్లా పదవీ స్వీకార ప్రమాణం చేయనున్నారు. బుధవారం ఉదయం 11.30 గంటలకు శ్రీనగర్‌లోని ఎస్‌కె ఇంటర్నేషనల్ సెంటర్ (ఎస్‌కెఐసిసి)లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లాతో మంత్రులుగా తొమ్మిది మంది చేత లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రమాణం చేయించనున్నారు. పదవీ స్వీకార ప్రమాణ వేడుకకు ఎస్‌కెఐసిసిను అంగరంగవైభవంగా ముస్తాబు చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు తారిఖ్ హమీద్ కర్రా, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జివన్ మాలిక్, ఆమాద్మీ పార్టీ జాతీయ కార్యదర్శి పంకజ్ కుమార్ గుప్తా, స్వతంత్ర ఎమ్మెల్యేలుగా ఎన్నికైన పయారే లాల్ శర్మ, సతీష్ శర్మ, మహ్మద్ అక్రమ్, రామేశ్వర్ సింగ్, ముజాఫర్ ఇక్బాల్ ఖాన్ మద్దతు తెలుపుతూ సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం సమన్వయ కర్త ప్రకాశ్ కరత్, ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్, డిఎంకె ఎంపి కనిమొళి, ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలే, శిరోమణి అకాలీదళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌తో పాటు వివిధ పార్టీల నేతలు హాజరుకానున్నారు. కాగా జమ్మూకాశ్మీర్ శాసనసభకు ఐదుగురు సభ్యులను నామినేట్ చేసేందుకు లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఉన్న అధికారాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. అయితే ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌ను అనుమతించింది.

## ముదురుతున్న వివాదం !

- సాక్ష్యాధారాలు లేకుండా మాటలేంటి?
- తీవ్రంగా వ్యతిరేకించిన భారత్
- భారత్‌పై ఆంక్షలను పరిశీలిస్తున్నామన్న కెనడా

(మొదటిపేజీ తరువాయి)

చేసిన ఆరోపణలను నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. కాగా, కయ్యానికి కాలు దువ్వుతున్న కెనడా తాజాగా ఒక అడుగు ముందుకు వేసి భారత్‌పై ఆంక్షలు విధించే అవకాశాలు వున్నాయంటూ వ్యాఖ్యలు చేసింది. ఆ దేశ విదేశాగ మంత్రి మెలనీ జోలీ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ, భారత్‌పై ఆంక్షల విషయాన్ని పరిశీలిస్తున్నామని సూచనప్రాయంగా తెలిపారు. ప్రతీ అంశమూ చర్చకు వస్తోందని వ్యాఖ్యానించారు. నిజ్జర్ హత్య కేసులో భారత దౌత్యవేత్తలను బహిష్కరించాలన్న నిర్ణయానికి రాయల్ కెనడియన్ పోలీసులు సేకరించిన సాక్ష్యాధారాలే ప్రాతిపదిక అని చెప్పారు. ఇరు దేశాల పరస్పర ప్రయోజనాల కోసం ఈ దర్యాప్తులో సహకరించాలని కోరారు. కెనడాలోని ఖలిస్తానీ అనుకూల శక్తులను లక్ష్యంగా చేసుకుని భారత ప్రభుత్వ ఏజెంట్లు లారెన్స్ బిష్ణోరు ముఠాతో చేతులు కలుపుతున్నారని రాయల్ కెనడా పోలీసులు ఆరోపణలు చేశారు. కెనడా హై కమిషనర్‌తో సహా ఆరుగురు సభ్యులను భారత ప్రభుత్వం బహిష్కరించిన గంటల వ్యవధిలోనే ఈ ఆరోపణలు చేశారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న మాటల యుద్ధం, దిగజారుతున్న పరిస్థితుల పట్ల కెనడాలోని భారతీయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇరు దేశాల మధ్య అత్యంత సున్నితమైన అంశంపై నెలకొన్న వివాదంలో పార్లమెంట్ ఉభయ సభల ప్రతిపక్ష నేతలను, ఇతర పార్టీల నేతలను ప్రధాని మోడీ విశ్వాసంలోకి తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# మద్యం ఆదాయంపై పెట్టిన దృష్టి
# పథకాలపై సారించకపోవడం దురదృష్టకరం

- ఎంపీ మిథున్ రెడ్డి
- అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి
- ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య, సూర్య వాస్తవం:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో జిల్లాను ఆదర్శంగా నిలుపుతాం. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ప్రజల పక్షాన వైఎస్ఆర్ సిపి ఎప్పటికీ నిలుస్తుంది. మద్యం ఆదాయంపై పెట్టిన దృష్టి సూపర్ సిక్స్ పథకాల అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించక పోవడం దురదృష్ట కరమని ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటిలోని వైఎస్ఆర్ సిపి జిల్లా కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ లు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రా రెడ్డి, రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎం ఎల్ సి నరేష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జెడ్పిటిసి వెంకటేశ్వర రెడ్డి, గాలివీడు మండల కన్వీనర్ యదుభూషన్ రెడ్డిలతో కలసి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాథ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి లు మీడియా సమావేశం నిర్వహించారు. ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో ఉచితంగా ఇసుక ఎక్కడా లభించడం లేదని ఎంపీ మిథున్ రెడ్డి అన్నారు. జగన్ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానాకు కనీసం డబ్బులైనా వచ్చేవని, ఇప్పుడు అదికూడా లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇసుక ధర రెండింతలు పెరిగిందన్నారు. ఎన్నికల్లో ఉచితంగా ఇసుకను ఇస్తామంటూ చంద్రబాబు ప్రగల్భాలు పలికి ఇప్పుడు ప్రజలను మోసాగిస్తున్నా రన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయక ప్రజలను మోసాగిస్తున్న కూటమి ప్రభుత్వం: ఆకేపాటి అమరనాథరెడ్డి**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం, పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అన్నమయ్య జిల్లాను సమిష్టి కృషితో ఆదర్శంగా నిలుపుతామని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమర నాథ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు మాసాలవుతున్నా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించడం లేదని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం కన్నా అధికంగా సంక్షేమం, అభివృద్ధి చేస్తామని బూటకపు హామీలు ఇచ్చి పబ్బం గడుపుకుని ప్రజలను మోసగిస్తున్నారన్నారు. చంద్రబాబు మాటలు విని తాము మోసపోయామని, ముఖ్యమంత్రిగా జగన్ ఉండి ఉంటే మాకు ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు అందేవని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారన్నారు. అప్పట్లో ఇసుక, మద్యంపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు ఇసుక ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. అందుబాటులో ఇసుక లేక గృహ నిర్మాణ దారులు, భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు కూటమి నేతలు సిండికేట్ గా ఏర్పడి మద్యం అమ్మకాలను అధిక రేట్లకు అమ్మడానికి సిద్ధమవుచున్నారన్నారు. డైవర్షన్ రాజకీయాలు చంద్రబాబుకే చెల్లు అని వారు దుయ్యబట్టారు. తిరుమల లడ్డూలో కల్తీ జరగకున్నా కానీ, విజయవాడ వరదలు, ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో వచ్చిన వ్యతిరేకతపై ప్రజల దృష్టి మరల్చేందుకు లడ్డూ అంశాన్ని దుష్ప్రచారం చేశారన్నారు.

**కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేఖత : గడికోట శ్రీకాంత్ రెడ్డి**

కూటమి ప్రభుత్వానికి ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, ప్రజలే రోడ్లపైకి వచ్చి నిలదీసే పరిస్థితులు ఏర్పడ్డాయని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు రెట్టింపు అయ్యాయన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ప్రజల పక్షాన నిలబడే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు.

# వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



**వైయస్సార్ జిల్లా, సూర్య వాస్తవం ప్రతినిధి:** నిరక్షరాస్యులైన వయోజను లందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంలో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించినట్లు డిఆర్ఓ గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం డిఆర్ఓ ఛాంబర్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్‌లాంగ్ లర్నింగ్ ఫర్‌ఆల్‌ఇన్ సొసైటీ ఉల్లాస్ పథకం పై డిఆర్ఓ గంగాధర్ గౌడ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జేన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో100% అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. 15 ఏళ్ళు, అంతకంటే ఎక్కువ వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమని తెలిపారు.ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి రాష్ట్రవ్యాప్తంగా 4.15 లక్షల మందిని లక్ష్యంగా పెట్టుకోగా జిల్లాలో 23,170 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి ఆయాలు, హెల్పర్స్, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్‌మన్‌లు, తదితరులపై దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. ఈ నెల 16 నుంచి 24 వరకు డిఆర్డిఏ క్లస్టర్ కోఆర్డినేటర్, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. డిఆర్డిఏ, జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్, గ్రామీణ వార్డు సచివాలయ సిబ్బంది, సమన్వయ సహకారంతో పనిచేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల నవంబర్ 5 వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు. శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న వారికి వచ్చే సంవత్సరం మార్చి నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్స్‌లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం కోసం ఈ నెల 25వ తేదీన జరగనున్న స్టేట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు సెర్ప్ నుంచి ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ ఎంపిక చేస్తామన్నారు. అలాగే విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు, క్లస్టర్ కోఆర్డినేటర్లకు, సెర్ప్ సూపర్వైజర్లకు, ఏపిఎంలకు అక్టోబర్ 29 వ తేదీన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను, నవంబర్ రెండో తేదీన మండల స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, సభ్యులుగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఓ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డిపిఆర్ఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో కూడా ఎంపీడీవో చైర్మన్‌గా, ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఎం.వి సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, డీఈఓ అనురాధ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్, జిల్లా పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందొచ్చు




**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబురావు పేర్కొన్నారు. మంగళవారం బి.ఎర్రగుడి, కోనంపేట గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి రైతు భరోసా కేంద్రాలలో రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఈ మధ్యన కురుస్తున్న వర్షాలకు కందిపంట ఆశాజనకంగా ఉంటుందని రైతులు పంటకు చీడపీడలు రాకుండా సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారి నాగమణి మాట్లాడుతూ నవంబర్ నెల నుంచి మామిడిలో దుక్కులు చేపట్టి వృధా కొమ్మలను కత్తిరించి ఎరువులు వాడాలన్నారు. డిసెంబర్ మొదటి వారం నుంచి పూత వచ్చే అవకాశం ఉందని మామిడి రైతులు పూత వచ్చిన వెంటనే సస్యరక్షణ చర్యలు చేపడితే పూత నిలిచి మంచి దిగుబడులు పొందవచ్చు అన్నారు. పశుసంవర్ధక శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని మామిడిలో తీసుకోవలసిన జాగ్రత్తలు పశువులకు రోగాలు వస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలు సలహాలు గురించి రైతులు తెలుసుకోవచ్చు అన్నారు. 75 శాతం సబ్సిడీతో పశువుల మేతకు మొక్కజొన్న గడ్డి విత్తనాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. రబీలో పంటలు సాగు చేసుకునే రైతులు ప్రకృతి వ్యవసాయ కషాయాలు తయారు చేసుకుని పంటలు సాగు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అనూష, కేరోలిన్, గ్రామ వ్యవసాయ అధికారులు హరిత, ఓం సుధా రైతులు పాల్గొన్నారు.

## నేటి యువత ఏపీజే అబ్దుల్ కలాం మార్గంలో నడిచి దేశాభివృద్ధిలో పాటుపడాలి




**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** నేటి యువత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం చూపిన మార్గంలో నడిచి దేశాభివృద్ధిలో పాటుపడాలి అని ఆంధ్రప్రదేశ్ ఖురేషి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కడప మాజీ డిప్యూటీ మేయర్ అరిఫుల్లా పిలుపునిచ్చారు. మంగళగిరిలోని ఖురేషి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరిఫుల్లా మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా ఏపీజే అబ్దుల్ కలాం ఎన్నికై భారత దేశ ప్రజలు గుర్తు ఉండేలా ఆయన ప్రజలకు సేవలు అందించరు. అని అబ్దుల్ కలాం ప్రతిరోజు దినపత్రికలను పంపిణీ చేస్తూ కృషి పట్టుదలతో అయినా రాష్ట్రపతిగా పదవి చేపట్టడం ఎంతో విశేషమని కొనియాడారు. 1997 సంవత్సరంలో ఏపీజే అబ్దుల్ కలాంకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి సత్కరించడం జరిగిందని పేర్కొన్నారు. మిస్సైల్ మెన్‌గా భారతదేశానికి కావలసిన అత్యాధునిక ఆయుధాలను అందించడంతోపాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో ప్రపంచంలోనే భారతదేశానికి ఒక గుర్తింపు వచ్చే విధంగా ఆయన సేవ చేశారని ఆయన గుర్తు చేశారు. ఆయన తుది శ్వాస వరకు కూడా దేశ యువతకు బోధనలు చేస్తూ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ప్రపంచంలోనే భారతదేశాన్ని ఒక గుర్తింపు వచ్చే విధంగా ఆయన సేవలందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ, పఠాన్ రబ్బాని షేక్ సంధాని, షేక్ ఖాజా, షేక్ మస్తాన్, సోహెల్, అష్రాఫ్ అష్రాఫ్, జయరాజ్, షో హేబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో స్టాండ్ ప్రారంభించిన ట్రాఫిక్ సీఐ



**కడప, సూర్య వాస్తవం:** కడప నగరంలో కృష్ణా హాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆటో స్టాండ్ ప్రారంభించిన ట్రాఫిక్ సిఐ జావేద్ ఆయనతో పాటు ఏఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



కడప, సూర్య వాస్తవం ప్రతినిధి: మన భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా ఏ పీ జే అబ్దుల్ కలాం ఎన్నికై భారత దేశ ప్రజలు గుర్తు ఉండేలా ఆయన ప్రజలకు సేవలు అందించరు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు అన్నారు. మంగళవారం నా రహమతీయ ఫంక్షన్ హాల్ నందు ఏపీజే అబ్దుల్ కలాం 93 వ జయంతి సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగినది. అబ్దుల్ కలాం ప్రతిరోజు ఉదయం నా దినపత్రికలను పంపిణీ చేస్తూ కృషి పట్టుదలతో అయినా రాష్ట్రపతిగా పదవి చేపట్టడం ఎంతో విశేషమని కొనియాడారు. 1997 సంవత్సరంలో ఏపీజే అబ్దుల్ కలాంకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి సత్కరించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యూ.ఎమ్.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి. రఫీ ఖాన్ బి.ఏ.చాంద్ భాషా, అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

## డా. ఎపి.జె. అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



**కడప, సూర్య వాస్తవం ప్రతినిధి:** కృషి, పట్టుదలతో తన వంతుగా మన భారతదేశానికి రాష్ట్రపతిగా సేవలు అందించిన ఏపీజే అబ్దుల్ కలాంని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ సూర్యారావు అన్నారు. ఆర్కే రాయల్ కరీం సేవా సమితి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం 93 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉర్దూ అధ్యాపకులు డాక్టర్ అంజద్ భాషా, రాయల్ కరీం సేవా సమితి అధినేత అబ్దుల్రాయల్ కరీముల్లా, అధ్యాపకులు డి.బాగ్యలక్షుమ్మ, భరత్, చంద్ర మోహన్ రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## రూ.10 నాణేలపై అవగాహన
### - ఏపీజీబీ మేనేజర్ రమణ




దువ్వూరు, సూర్య వాస్తవం: పదిరూపాయల నాణేలు చెల్లుబాటు కావంటు వదంతులు సృష్టించ వద్దని అందరు వాటిని ఉపయోగించి లావాదేవీలు జరుపవచ్చని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ దువ్వూరు బ్రాంచ్ మేనేజర్ సింగం రమణ తెలిపారు, మంగళవారం దువ్వూరు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు నందు వ్యాపారస్తులకు, ఖాతాదారులకు పది రూపాయల నాణేలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ రమణ మాట్లాడుతూ ప్రజల్లో వ్యాపారులలో పది రూపాయల నాణేలపై ఉన్న అపోహలను తొలగించి దువ్వూరు గ్రామంలో ఆరవై వేల రూపాయల సరియగు పదిరూపాయల నాణేలను గ్రామంలో వ్యాపారులకు ప్రజలకు బదలాయించారు. ప్రజలు వ్యాపారులు ఎటువంటి సందేహాలు అపోహలు లేకుండ పదిరూపాయల నాణేలతో లావాదేవీలు జరుపుకోవాలని రమణ సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఐ.అమూల్య, క్యాషియర్ వై.మేరీవిశాల తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా చండీహోమం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం పూర్ణిమ సందర్భంగా చండీ హెూమం నిర్వహిస్తున్నామని ఆలయ ఈ.ఓ కే. రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి పాలకమండలి సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న భక్తులు ఈ హెూమములు చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో అన్ని పాఠశాలలు, కళాశాలకు సెలవు

### - అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ లకు సెలవు

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం బ్యూరో, సూర్య వాస్తవం:** జిల్లాలో ఈనెల 16, 17వ తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఈనెల 16, 17వ తేదీలలో రెండు రోజులపాటు అన్ని పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టల్స్ లకు సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, బుధవారం, గురువారం రెండు రోజులపాటు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని, అందరూ ఇళ్లలోనే ఉండాలని సూచించారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

### - వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్



**పాలసముద్రం, సూర్య వాస్తవం:** మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తారుగా వర్షాలు కురుస్తాయని రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఢిల్లీ ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులు పాటు ఉష్ణోగ్రతలు 44 డిగ్రీలు దాటుతాయని, రాత్రి వేళల్లో 30 డిగ్రీలతో వేడి గాలులు ఉంటాయని తెలిపారు. మోస్తారుగా వర్షాలు కురుస్తాయని కల్లాలలో వడ్లు ఉంటే తడవకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అలాగే పంట పొలాలలో వర్షపు నీరు నిలిస్తే గట్టు గండి కొట్టాలని, నీళ్లు నిలిచిన చోట పొలంలో అరకిలో ఉప్పు చల్లాలని అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలపై వార్డు మెంబర్లకు అవగాహన



**బంగారుపాళ్యం, సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం మండల ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలపై ఉప సర్పంచ్లకు వార్డు మెంబర్లకు అవగాహన కార్యక్రమాన్ని మండల ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్ నిర్వహించారు. ఎం జి ఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా సిమెంటు రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పలు పూజ కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన కార్యక్రమాలు నేటి బుధవారం నుండి జరుగునని, ఈ కార్యక్రమాలకు పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తారని ఈ కార్యక్రమంలో పంచాయతీల్లో ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఇన్చార్జ్ ఎంపిడిఓ శ్రీధర్ తెలిపారు. 20వ తేదీ వరకు జరుగు ఈ కార్యక్రమాల్లో స్థానిక పంచాయతీ సర్పంచులు వార్డ్ మెంబర్లు ఎంపిటిసిలు పాల్గొని ప్రతి ఒక్క గ్రామాన్ని అభివృద్ధి దశలో నడుపుకోవాలని, పంచాయతీ అభివృద్ధి పట్ల ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న పంచాయతీ అభివృద్ధి నిర్ణయాలపై ఇకపై పంచాయతీలలో ఏ ఏ పనులు జరుగుతున్నాయి అనేదానిపై బోర్డులపై తెలియజేస్తామని ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని 41 పంచాయతీల ఉప సర్పంచులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం:** అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. మంగళవారం ఆయన గుంతకల్లు రూరల్ పి.ఎస్, సర్కిల్ ఆఫీస్, ఒన్ టౌన్, టూటౌన్ పోలీసు స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు స్టేషన్లలోని లాకప్, రిసెప్షన్, జి.డి మరియు రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు సమీక్షించారు. ప్రతీరోజు విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ వల్ల నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలు సాధ్యమన్నారు. ఇరానీ గ్యాంగులు, రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. మహిళల భద్రత చట్టాలు, సైబర్ క్రైం, డయల్ - 100, సీసీ కెమేరాల ప్రాముఖ్యతలపై అవగాహన చేయాలన్నారు. అనంతరం ... పోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సాధకబాధకాలు విన్నారు. జిల్లా ఎస్పీతో పాటు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, సి.ఐ లు మనోహర్, మస్తాన్, ప్రవీణ్ కుమార్, ఎస్సై రాఘవేంద్రప్ప, తదితరులు ఉన్నారు.

# నిధుల దుర్వినియోగంపై అధికారుల విచారణ





**రాయచోటి, సూర్య వాస్తవం:** వీరబల్లి మండలంలోని సానిపాయి గ్రామ పంచాయతీలలో పంచాయితీ నిధులు దుర్వినియోగం పై సెప్టెంబర్ 11/09/2024 న జిల్లా కలెక్టర్‌కు తెలుగు యువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు ఫిర్యాదు చేయడంతో నిధుల దుర్వినియోగంపై మంగళవారం విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని డిపిఓ ను జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాలు జారీ చేయడం వలన డిపిఓ ఆదేశాల మేరకు సానిపాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టిన రాజంపేట డి.ఎల్.పి.ఓ మస్తాన్ వలి నామమాత్రంగా విచారణ చేపట్టి కనీసం క్యాష్ బుక్ గాని పూర్తి స్థాయిలో ఎం బుక్కులు కూడ తీసుకురాకుండా గ్రామంలో పీల్డ్ లోకి పోకుండా కేవలం పంచాయతీ కార్యాలయంలో ఎలా విచారణ చేపడతారంటూ విచారణ అధికారులను ప్రశ్నించిన నేతి రమేష్ అందుకు విచారణ అధికారులు మాట్లాడుతూ మేము పూర్తిస్థాయిలో రికార్డులు తేలేదు కొన్ని మాత్రమే ఉన్నాయని చెప్పారు గ్రామ సచివాలయంలో ఉన్న రికార్డులను పరిశీలిస్తే ఒక ఏం బుక్కులో రెండు రోడ్లకు గ్రావెల్ తోలినట్టు రికార్డ్ చేసి ఉన్నారు ఆ వర్క్ చేయలేదు పీల్డ్ లో పల్లెల్లోకి వెళ్లి ప్రజలను విచారించమని కోరగా పీల్డ్ లోకి వెల్లకుండా విచారణ అధికారులు సచివాలయంలో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకొని మొత్తం ఎంక్వయిరీ చేసుకుని అవి నోట్ చేసుకొని పై అధికారులకు నివేదికలు ఇచ్చి రెండు రోజులు తర్వాత గ్రామం లోకి వచ్చి పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని చెప్పి అసంపూర్తిగా విచారణ ముగించేసి విచారణ అధికారులు వెను తిరిగారు అని అలా కాకుండా పూర్తి స్థాయిలో పీల్డ్ లోకి వెళ్లి విచారణ చేస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలుగుయువత జిల్లా కార్యదర్శి నేతి రమేష్ బాబు మరియు జనసేన నాయికులు వెంకటేష్ రమా శ్రీనువాసులు మీడియా సమావేశంలో తెలియజేశారు.

# అత్యాచార ఘటనలో నిందితుల అరెస్టు





**హిందూపురం టౌన్, సూర్య వాస్తవం:** శ్రీ సత్య సాయి జిల్లా చిలమత్తూరు మండలం నల్ల బొమ్మిని పల్లి గ్రామ సమీపంలో అత్త కోడల పై అత్యాచారం చేసిన5 మంది నిందితులను హిందూపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపారు. ఈ సందర్భంగా హిందూపురం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి, కె.వి మహేష్ సీఐలతో కలిసి ఏస్ పీ రత్న( ఐపీఎస్) విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు, ఏస్పీ రత్న మాట్లాడుతూ చిలమత్తూరు మండలం నల్లబొమ్మి నపల్లె గ్రామ సమీపంలో నిర్మాణంలోఉన్న పేపర్ మిల్ లో ఓ కుటుంబం వాచ్ మెన్ పనులు చేసుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. హిందూపురం పట్టణానికి చెందిన పాత నేరస్తుల ంముందుగానే ప్రణాళిక సిద్ధంచేసుకుని ఈనెల 12నరాత్రి వేళలో బొమ్మినపల్లి గ్రామ సమీపంలోఉన్న. ఓ కుటుంబ సభ్యులు పైదాడిచేసి ఇంటిలో ఉన్న5 వేల రూపాయల నగదు దోచుకుని ఇద్దరు మహిళలను( అత్త కోడలు) అత్యాచారంచేసి పరారైనట్లు తెలిపారు. ఈ సంఘటన పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. హెూం మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ప్రత్యేక శ్రద్ధ కనబరిచి కేసు తొందరగా చేదించాలని తమకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఏస్ పీ తెలిపారు, వెంటనే నిందితుల కోసం ప్రత్యేక పోలీస్ బలగాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా బాధితుల ఇచ్చిన సమాచారంతో పాటు సిసి కెమెరా ఫుటేజ్ తోనిందితులను గుర్తించడం జరిగిందన్నారు ఇందులో ప్రధాన నిందితుడు నాగేంద్ర ఇతను పాత నేరస్థుడని ఇతని ఆధ్వర్యంలోనే ఇలాంటి సంఘటన చోటు చేసుకుందన్నారు. 6 మంది నిందితులు ఇలాంటి దుర్ఘటనకు పాల్పడ్డారని ప్రస్తుతం5 మందిని అరెస్ట్ చేసామని మరోచాకలి సీనా అనే వ్యక్తి పరారీ లోఉన్నాడన్నారు నిందితుల్లో ముగ్గురు బాల నేరస్తులు ఉన్నారని వీరిని జిల్లా చైల్డ్ హెూమ్ కు తరలించడం జరుగుతుందన్నారు. మిగిలిన వారిని రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. నిందితులను పట్టుకోవడానికి శ్రమించిన పోలీస్ సిబ్బందిని ఏస్పీ అభినందిస్తూ పోలీసులకు నగదు రివార్డ్ అందజేశారు.

# మద్యం తాగి వాహనాలు నడిపితే జరిమానా



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** జిల్లా ఎస్పీ వి.ఎన్ మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు సబ్ డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్ ఆధ్వర్యంలో చిత్తూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు నిన్నటి దినం వాహన తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 21 మంది పట్టుబడ్డారు. వీరిని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ఈ రోజు ఉదయం ప్రవేశపెట్టగా జడ్జ్ శ్రీమతి ఉమా దేవి వాహనదారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున మొత్తం 2,10,000/- రూ.ల ఫైన్ విధించడం జరిగింది. ఈ 10 నెలల వ్యవధిలో చిత్తూరు ట్రాఫిక్ పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపిన 410 మందికి సుమారు 41 లక్షల రూపాయల ఫైన్ విధించడం జరిగింది. రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది. మద్యం సేవించిన వ్యక్తి డ్రైవింగ్ చేయడం పై సెక్షన్ 185 క్రింద మొదటి సారి నేరం చేస్తే రూ. 10,000/- జరిమానా, లేదా 6 నెలల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చు, రెండవ సారి నేరం చేస్తే రూ. 15,000/- లేదా 3 సం.ల జైలు శిక్ష, లేదా రెండును విధించవచ్చునని కావున వాహనం నడిపే సమయంలో వాహనదారులు రోడ్డు భద్రతా మరియు రహదారి నిభందనలు తప్పక పాటించి ప్రమాదాలు, జరిమానాలు, శిక్షలకు గురి కాకుండా ఉండాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

### - ఎంపీడీవో విద్యావతి



**పాలసముద్రం, సూర్య వాస్తవం:** మండలంలో పాలసముద్రం పంచాయతీ మణిపురం ఎస్టి కాలనీ వాసులు ఇళ్ల వద్దకు మంగళవారం ఎంపీడీవో విద్యావతి పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్టీ కాలనీ వాసులతో ఎంపీడీవో మాట్లాడుతూ మూడు రోజులు పాటు తేలికపాటి మోస్తారుగా వర్షాలు కురుస్తాయని ఇల్లు వదిలి గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, దివ్యాంగులు,ఎక్కడ కూడ బయట రాకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మట్టి గోడలతో కట్టిన పూరిల్లు వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని లేదా గ్రామంలో తుఫాన్ షెల్టర్లు పెట్టడం కూడ జరిగిందని ,వాటిల్లో నీటిసౌకర్యం, విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేశామని తెలిపారు.అలాగే మండలంలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితిలు తలెత్తితే వెంటనే 94910 71341 ఈ నెంబర్ కి సంప్రదించాలని అందుబాటులో పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి జయ శంకర్,సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో ముద్దాయికి ఏడాది జైలు



**మదనపల్లె క్రైమ్ సూర్య వాస్తవం:** చోరీ కేసులో ముద్దాయికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ మదనపల్లె రెండో అదనపు జిల్లా జడ్జి అబ్రహం మంగళవారం తీర్పు చెప్పారు. వన్ టౌన్ సిఐ చాంద్ బాష తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని అప్పారావు తోటకు చెందిన షేక్ మొహమ్మద్ రఫీక్ భాయ్ (48) తాళాలు వేసిన ఇళ్లను గుర్తించి రాత్రుల్లో చోరీలకు పాల్పడి నగలు, నగదు దొంగలించకపోయేవాడు. ఇతనిపై మదనపల్లి వన్ టౌన్ పిఎస్ లో నాలుగు కేసులు, టూ టౌన్ పిఎస్ లో రెండు కేసులు ఉన్నాయి. విచారణ లో నేరం రుజువు కావడంతో ఏడాది జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. ఏపిపి జైనారాయణరెడ్డి, కోర్టు లైసన్ ఆఫీసర్ సతీష్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ అబూబకర్ సిద్దిక్ లను సిఐ అభినందించారు.

## భారీ ఎత్తున కర్ణాటక మద్యం స్వాధీనం



**చిత్తూరు, సూర్యా వాస్తవం:** చిత్తూరు జిల్లాలో కర్ణాటక మద్యం అక్రమ రవాణా మరియు అమ్మకం పైన చిత్తూరు జిల్లా ఎస్.పి మణికంట చందోలు, ఐపిఎస్ ఆదేశాల మేరకు చిత్తూరు డీఎస్పీ టి.సాయినాద్ నేతృత్వంలో దాడులు నిర్వహించడం జరుగుచున్నది. ఈ కార్యచరణలో భాగంగా రాబడిన రహస్య సమాచారం మేరకు చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు మరియు చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ జి.రమేష్ బాబు మరియు సిబ్బందితో కలసి 15.09.2024 వ తేదిన ఉదయం 9.45 గంటలకు, చిత్తూరు జిల్లా, చిత్తూరు మండలము, నరిగిపల్లి గ్రామం నుంచి కన్నికాపురం గ్రామం వైపుగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక టాటా ఇండికా కారును అదుపులో తీసుకొని తనిఖి చేసి అందులో అక్రమంగా రవాణా చేస్తున్న 15 కేసుల కర్ణాటక మద్యంను గుర్తించి అందులో ఉన్న ఒక వ్యక్తి ఎస్. శివ కుమార్ ని అదుపులోకి తీసుకోగా, అంతట పట్టుబడిన ముద్దాయిని విచారించగా సదరు వ్యక్తి కర్ణాటక మద్యంను కర్ణాటక రాష్ట్రం నుండి మన రాష్ట్రంకు అక్రమంగా రవాణచేసి పెద్దఎత్తున డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది, సదరు ముద్దాయిని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన చిత్తూరు రూరల్ ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు, చిత్తూరు తాలుకా పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ జి.రమేష్ బాబు మరియు చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందిచడమైనది.

## టీడీపీ జిల్లా అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**అనంతపురం, సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి నాయకులు దాదు కేక్ కట్ చేసి ఆయనకు తినిపించారు. అనంతరం ఆయనను గజమాలతో సత్కరించి,పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలకు కారణాలపై దృష్టిపెట్టండి

**- ఎస్పీ ఆదేశాలతో బ్లాక్ స్పాట్స్ ను విజిట్ చేసిన ఆయా పోలీసు అధికారులు**



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం:** బ్లాక్ స్పాట్స్ వద్ద జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు కారణాలపై దృష్టిపెట్టి ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఆయా పోలీసులు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న బ్లాక్ స్పాట్స్ ను ఈరోజు విజిట్ చేశారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలకు గల ప్రధాన కారణాలను గుర్తించి, చేపట్టాల్సిన చర్యలపై విజిట్ చేసిన పోలీసు అధికారులు నివేదికలు కూడా అందజేయనున్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు ఇంజనీరింగ్ మార్పులు ఏమైనా చేపట్టాలా? లైటింగ్ కల్పించాలా? వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్స్ వేయాలా? స్టాపర్స్ ఏర్పాటు చెయ్యాలా? ఎదురుగా వచ్చే వాహనాలు కనపడే విధంగా మొక్కలను తొలగించాలా లేక ఇంకేమైనా మార్పులు చేపట్టాలా, చర్యలు చేపట్టాలా అన్న విషయాలను గుర్తించి, నివేదిక రూపొందించనున్నారు. అంతే కాకుండా... బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాలు జరగకుండా రహదారికి రెండు వైపులా కాషనరీ బోర్డులను పోలీసు అధికారులు ఏర్పాటు చేసి, వాహన డ్రైవర్లు ఆయా ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించే విధంగా చర్యలు కూడా తీసుకోనున్నారు.

## పామిడిలో ఘనంగా గ్యార్మీపండగ



**పామిడి, సూర్య వాస్తవం:** హజరత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ రహమతుల్లా అలైహీ గ్యార్వి షరీఫ్ హజరత్ సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలానీ (ర.ఆ)( దస్తగిరి స్వామి) వారి గ్యార్మి షరీఫ్ వేడుకలు పామిడి గ్రామం నందు ప్రతి సంవత్సరం జరుగుచున్న విషయం అందరికి తెలిసిన విషయమే. హిందూ, ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో నాటి నుండి నేటి వరకు తమ కోరికలు నెరవేరుటకు పూజలు జరుపుచుండుట అందరికీ తెలిసిన విషయమే. ఈ మహనీయుని వేడుకలు "అల్హాజ్ మౌలానా ఫజ్లూర్ రహ్మాన్" "మౌలానా హబీబుర్ రహ్మాన్ " మరియు " సీపీఐ రహీం నియాజి" వారి ఆధ్వర్యంలో గత 11 రోజులుగా కాగితాల వీధిలోని మదరసా యే గుల్షనే ఫాతిమా జెహ్రా నందు మహా వైభవంగా జరిగాయి. 11 రోజు వేడుక సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 11 రోజులుగా రాత్రి 9.00 గంటలకు బయాన్ ప్రోగ్రాం నిర్వహించారు. హిందూ, ముస్లిం సోదర సోదరిమణులు అంత ఐకమత్యంతో విజయవంతం చేశారు.

## నూతన గుత్తి మున్సిపాలిటీ డిప్యూటీ ఎమ్మార్వోను కలిసిన నారాయణ



**గుత్తి, సూర్య వాస్తవం:** గుత్తి మున్సిపాలిటీ డిప్యూటీ ఎమ్మార్వో గా నూతన బాధ్యతలు చేపట్టిన ఆదినారాయణ గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు.

## ఘనంగా గ్యార్మీ షరీఫ్ ఉత్సవం



**గుత్తి, సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలోనీ స్థానిక చెర్లోపల్లి గత రెండు రోజుల నుండి గ్యార్మీ వేడుకలను పి.ముస్తఫా ఖాన్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా గౌసే పాక్ చిల్లా వద్ద భారీ ఎత్తున తరలివచ్చిన భక్తులు, స్థానికులు. ఈ క్రమంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలో గ్యార్మీ షరీఫ్ జెండాతో ప్రధాన వీదుల మీదుగా భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం గౌసేపాక్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు, దువ్వా చేపట్టారు. అనంతరం ముస్తఫా ఖాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ మెంబర్ డి మెహబూబ్ భాష, జాఫర్ ఖాన్, గౌస్ ఖాన్, మున్నా, మహబూబ్ ఖాన్, అహ్మద్, భాషా, దాదు, మొహమ్మద్, చేర్లోపల్లి స్థానికులు పాల్గొన్నారు.

# కనేకల్లుకు డిగ్రీ కళాశాల మంజూరు చేయండి

**- మంత్రి నారా లోకేష్ వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కాలువ**



**రాయదుర్గం, సూర్య వాస్తవం:** రాయదుర్గం నియోజకవర్గం అత్యంత వెనుకబడ్డ నియోజకవర్గమని, విద్య అవకాశాలను మెరుగుపరచడంలో భాగంగా కనేకల్ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని రాయదుర్గం ఎమ్మెల్యేకు శ్రీనివాసులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు వినతి పత్రం అందజేసి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసంలో లోకేష్ ను కలిసిన రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ రాయదుర్గం అభివృద్ధి కొరకు పలు అంశాలను మంత్రి నారా లోకేష్ తో చర్చించినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రకటనలో రాయదుర్గం పట్టణం తర్వాత ఎక్కువ జనాభా నివసించే కనేకల్లులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ ను ఎమ్మెల్యే కోరారు. ఇటీవల సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఏడాది ఏప్రిల్ 19న కనేకల్లో పర్యటించారు అన్నారు. ఆ సందర్భంలో కనేకల్ కు డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కాలువ నారా లోకేష్ కు గుర్తు చేశారు. అనంతరం రాయదుర్గం పాలిటెక్నిక్ కళాశాలకు కొత్త కోర్సులు మంజూరు చేయాలని మంత్రిని కోరగా సానుకూలంగా నారా లోకేష్ స్పందించారన్నారు. స్థానికంగా స్పాంజ్ ఐరన్ పరిశ్రమల్లో లభించే ఉపాధి అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను ప్రారంభించాల్సిన అవసరం ఉందని, కంప్యూటర్ ఎలక్ట్రికల్స్ విభాగ కోర్సుల్లో ప్రవేశపెడితే స్థానిక యువతకు ఎంతో మేలు జరుగుతుందని కాలవ శ్రీనివాసులు మంత్రి నారా లోకేష్ కు వివరించారు. రాయదుర్గం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, కాంపౌండ్ గార్డను నిర్మించాల్సి ఉందని మంత్రి నారా లోకేష్ కు కాల్వ శ్రీనివాసులు తెలియజేసి విజ్ఞప్తి చేశారు.

## డాక్టర్లను నియమించండి

**- రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ**



**రాయదుర్గం, సూర్య వాస్తవం:** రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిలోని డాక్టర్ల కొరత ఉన్నందువలన రాష్ట్రమంత్రి సత్య కుమార్ కు కాల్వ శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం సాయంత్రం విజయవాడలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్యే మంత్రిని కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ను నియమించాలని ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం ఆసుపత్రిని 100 పడకల సామర్థ్యానికి పెంచాలని ఆయన మంత్రికి వివరించారు. గతంలో రాయదుర్గం నియోజకవర్గంలో దాదాపుగా 20 మంది డాక్టర్ల పోస్టను మంజూరు చేసిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి కేవలం 11 మంది డాక్టర్లకు పోస్టింగులు భర్తీ చేసిందని , అందులో ఒక వైద్యుడు సస్పెండ్ కు గురికాగా మరో ఆరుగురు దీర్ఘకాలిక సెలవులు వెళ్లిపోయారని ఆయన మంత్రి గారికి వివరించారు. వివిధ గ్రామాల నుండి ఆరోగ్య సమస్యలపై సగటున రోజుకు దాదాపుగా 500 మంది ప్రజలు వస్తున్నారు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపితోపాటు చికిత్స పొందే రోగులకు సేవలు అందించడానికి చాలా ఇబ్బంది కరంగా రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి మారిందని అందువల్ల సాధ్యమైనంత త్వరలో డాక్టర్లను నియమించాలని రాయదుర్గం ఎమ్మెల్యే మంత్రి సత్య కుమార్‌కు విజ్ఞప్తి చేశారు.

## లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన



**గుమ్మగట్ట, సూర్య వాస్తవం:** ఆడ కూతుర్ని రక్షిద్దాము చదివిద్దామని, మహిళా జాతికి రక్షణ లేకుంటే సృష్టి లో మానవ జాతి లేకుండా పోతుందని పి హెచ్ సి గుమ్మగట్ట వైద్యాధికారి డాక్టర్ రమేష్ పేర్కొన్నారు, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖధికారిగ ఆదేశాల మేరకు, గుమ్మగట్ట మహాత్మ గాంధీ జ్యోతి రావు పూలే గర్ల్స్ రెసిడెన్షల్ స్కూల్ నందు బేటీ బచావో ,బేటీ పడవో కార్యక్రమం ను నిర్వహించి స్కూల్ ఆడ పిల్లలకు అవగాహన సమావేశం నిర్వహించి నారు . అనంతరము డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఆడ పిల్లలలకు రక్షణ లేకపోతే మరియు ఆడ పిల్లలకు విద్య అభివృద్ధి లేకపోతే సమాజము అభివృద్ధి అసాధ్యము అని, చిన్న వయస్సులో ఆడ పిల్లలకు పెళ్లిళ్ల చేయడము వలన మాత శిశు మరణాలు పెరిగి పోతాయని, ఆడ పిల్లలు బాగా చదవాలని తద్వారా ఆరోగ్య వంత మయిన జాతిని నిర్మించుకోవడము సాధ్యమని తెలిపినారు, ఆరోగ్య విద్య భోదకులు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, తల్లి కడుపులో ఆడ శిశువు లకు రక్షణ లేకుండా పోతుందని, తల్లి గర్భవతి గా ఉన్నపుడు స్కానింగ్ చేయించు కొని ఆడ శిశువు ఉందని తెలుసుకొని అబార్షన చేయించు కొంటున్నారని, తద్వారా ఆడ సంతతి తగ్గుంతుందని,పిసిపిఎన్‌ఎడ్ చట్టము ప్రకారము తల్లులు కడుపులో శిశువు లింగ నిర్ధారణ కొరకు స్కానింగ్ చేయడము చట్ట రీత్య నేరము అని, అలాంటివి జరిగితే స్కానింగ్ చేసిన డాక్టర్ పై మరియు సంహరించిన వారిపై జరినా మాతో పాటు జైలు అమలు చేస్తారు అని తెలిపినారు, మరియు స్కూల్ ఆడపిల్లలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి అవగాహన చేసినారు, ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, సి హెచ్ ఓ మురళీధర్, సూపెర్వైజర్ ఆది బయమ్మ, ఏఎన్‌ఎం, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

## గుత్తి పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**అనంతపురం క్రైం, సూర్య వాస్తవం:** సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలలో ప్రశాంతత కొనసాగేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ సూచించారు. మంగళవారం ఆయన గుత్తి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు స్టేషన్లలోని లాకప్, రిసెప్షన్, జి.డి మరియు రికార్డుల నిర్వహణను తనిఖీ చేశారు. క్రైం చార్టును పరిశీలించి ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి, వాటి నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అడిగి తెలుసుకున్నారు. గుత్తి మండల పరిధిలోని ఫ్యాక్షన్, సమస్యాత్మక గ్రామాలలో శాంతిభద్రతల గురించి చర్చించారు. సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్, ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమర్థవంతమైన నేర నియంత్రణ, ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలు, కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైం, డయల్ – 100, సీసీ కెమేరాల ప్రాముఖ్యతలపై అవగాహన చేయాలన్నారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఇసుక అక్రమ రవాణ, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పని చేయాలన్నారు. అనంతరం ... పోలీసు స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి సాధకబాధకాలు విన్నారు. జిల్లా ఎస్పీతో పాటు గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, గుత్తి సి.ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై సురేష్ బాబులు ఉన్నారు.

## ఘనంగా జిల్లా అధ్యక్షులు జన్మదిన వేడుకలు



గుత్తి, సూర్య వాస్తవం: అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ జన్మదిన సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరుడు గుత్తి మండలం, టీడీపీ ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ గుత్తి పట్టణం నందు వెంకట శివుడు యాదవ్ తో కలిసి ఆయనను శాలువా, పూలమాలతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఈ వేడుకల్లో బిజెపి, జనసేన కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'పొలం పిలుస్తోంది'



**హిందూపురం రూరల్, సూర్య వాస్తవం:** బేవినాహళ్లి గ్రామ పంచాయతీ పశు సంవర్ధక శాఖ మరియు వ్యవసాయశాఖ రైతు సేవా కేంద్రం లో పాడిపశువులకు మరియు గొర్రెలు మేకలు కల చిన్న మరియు సన్న కారు రైతులకు మరియు వ్యవసాయ రైతులకు "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఈ.ఆనంద పంచాయతీ కార్యదర్శి దీపక్ కుమార్. ఏం పీ టీ సీ అశ్విని నాగరాజు వార్డు సభ్యులు నాయకులు మరియు సచివాలయం సిబ్బంది ప్రారంభించారు పశు సహాయ సంచాలకులు డాక్టర్. సోమ నాథ మరియు పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక ఏ ఓ సురేంద్ర నాయక్,హెచ్ ఓ మహేష్ నాయక్ పర్యవేక్షణ లో రైతు సేవా కేంద్రం సహాయకులు షేక్ అబ్దుల్ రహీమ్ విపరీతవర్షాల వలన సన్న మరియు పాడిపశువులకు అనారోగ్య బారిన పడకుండా జాగ్రత్తలు పాకల పరిశుభ్రత మరియు పచ్చి మేతవలన కలిగే లాభ నష్టాల గురించి రైతులకు మెలకువలు కల్పించారు మరియు వ్యవసాయ విస్తరణ పై హరికృష్ణ అవగాహన కల్పించారు.

## జిల్లా అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు



**పామిడి, సూర్య వాస్తవం:** అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షులు జి వెంకటశివుడు యాదవ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రోజున గుత్తి లో వారి స్వగృహం నందు పామిడికి చెందిన టిడిపి నాయకులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మండల కన్వీనర్ ముసలి రెడ్డి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి. గౌస్ పిరా, గీత హొటల్ వెంకటరామిరెడ్డి,బొమ్మ మోహన్, ఇమాంపురం రాము, వెంకటరమణ, శ్రీరాములు, కరూర్ శివ, అమలి గోపాల్ నల్లబోతుల శ్రీనివాసులు, 20 వ వార్డు రాజు, టిడిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తాజ్ బాబాకు నివాళులు



**పామిడి, సూర్య వాస్తవం:** పామిడి పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తాజ్ బాబా కు గుండె నొప్పితో మరణించిన విషయం తెలుసుకున్న మండల జడ్పిటిసి లావనూరు శోభ మధుసూదన్ రెడ్డి, పట్టణ కన్వీనర్ జో జో డే కుమార్ 7వార్డు తుల్లాభాయ్ , ఆరో వార్డుకు చెందిన ప్రవీణ్, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొని సంతాపం తెలియజేయడం జరిగినది

## అంగన్వాడీ ఉద్యోగ దరఖాస్తుదారుల ఇంటర్వ్యూలు వాయిదా



**నార్పల, సూర్య వాస్తవం:** నార్పల ప్రాజెక్టు పరిధిలోని నార్పల పుట్లూరు యల్లనూరు, శింగనమల ప్రాజెక్టు పరిధిలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయ సముద్రం మండలాలలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీ కోసం నేడు నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు నార్పల సిడిపిఓ భారతి, శింగనమల సిడిపిఓ ఉమా శంకరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు బుధవారం జరగవలసిన అంగన్వాడీ ఉద్యోగుల ఇంటర్వ్యూలు, భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు వాయిదా వేయడమైనదన్నారు. నార్పల పుట్లూరు, యల్లనూరు, మండలాలూ, శింగనమల, గార్లదిన్నె, బుక్కరాసముద్రం మండలాల అంగనవాడి ఉద్యోగుల ఇంటర్వ్యూలు తిరిగి ఈ నెల 23 వ తేదీ బుధవారం అనంతపురం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిస్తామని వారు తెలిపారు.

## పల్లె పండుగతో వెలుగులు



**గుమ్మగట్ట, సూర్యవాస్తవం:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని ఎంపీడీవో పేర్కొన్నారు. మంగళవారం గుమ్మగట్ట మండలంలోని, గుమ్మగట్ట గ్రామాల్లో ఎంపీడీవో బి. రామకృష్ణ, నాగేశ్వరరావు, ఏపీవో. బి సురేష్. మండల కన్వీనర్ గిరి మల్లప్ప, సర్పంచ్ విజయలక్ష్మి, ఆధ్వర్యంలో సీసీ రోడ్లు, కల్వర్టు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గిరి మల్లప్ప మాట్లాడుతూ. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు కేటాయించిన నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, సిద్ధ లింగప్ప, సదాశివ, యశోదర, పిడి వన్నూరప్ప, నాగరాజ్, వి ఆర్ లోకేష్, వన్నూరు స్వామి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు మా ప్రాంతం అనువైనది కాదు

### - వీఆర్డీఎస్ సురేంద్రరెడ్డి



**వీరబల్లి, సూర్య వాస్తవం:** వీరబల్లి మండల పరిధిలోని మాండవ్య నదిలో ఇసుక రీచ్చులు ఏర్పాటుకు అనువైన ప్రాంతం కాదని విఆర్డిఎస్ సురేంద్రరెడ్డి మంగళవారం ఎమ్మార్వో శ్రావణికి వినతిపత్రం అందజేశారు. నదికి ఇరువైపుల మంచి నీటి బోర్లు, రైతుల బోర్లు వున్నాయని ఇక్కడ ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి సమస్యలు ఎదురయ్యే అవకాశముందని తెలిపారు. గతంలో వచ్చిన వరదల్లో ఇసుక కొట్టుకొని పోయి ఇపుడే పంటలకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,గతంలో జెసి గారు ఇక్కడి ప్రాంతాన్ని పరిశీలించి ఇక్కడ ఇసుక రేవులకు ఈ ప్రాంతం అనువైనది కాదని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మళ్లీ ఇసుక రీచ్ల ఏర్పాటుకు ఇక్కడి ప్రాంతాల్లో పరిశీలిస్తున్నారని తెలియడంతో పోలు చెన్నారెడ్డిగారి పల్లి, కమ్మ పల్లి, వొంగిమళ్ల గ్రామస్తులు సంతకాలు సేకరించి మా ప్రాంతం లో ఇసుక రేవులు వద్దంటూ ఎమ్మార్వోగారికి విన్నవించుకున్నారు.

## వరి పంటలో సస్యరక్షణ చర్యలు

### - వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి




**దువ్వూరు, సూర్య వాస్తవం:** రైతులు సాగు చేసిన వరి పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోపులపురం గ్రామంలో యాజమాన్య పద్ధతులపై పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పించారు. పంటలను పరిశీలించి, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బట్టి తెగుల నివారణకు గాను పాముపొడ మరియు అగ్గి తెగులు వచ్చే అవకాశమున్నందున ప్రాపికొనుజోల్ లేదా హేక్సకనాజోలు లేదా ట్రై సైక్లోజోల్ మందులు పిచికారి చేయాలని తెలియజేయడమైనది. యూరియా అన్ని రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంది అని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివారెడ్డి, పకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సతీష్ కుమార్ 36 రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు ఎస్.ఐ రవీంద్రబాబు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి మండలం శిబ్యాల గ్రామానికి చెందిన మృతుడు సతీష్ కుమార్ లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 10వ తేదీన విధులు పూర్తి చేసుకుని రాత్రి ద్విచక్ర వాహనంలో రాయచోటికి వెళ్తుండగా రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారిలో ద్విచక్ర వాహనం జారి కింద పడ్డారని, తలకు పెద్ద గాయం కావడంతో వెంటనే తిరుపతి ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని కుటుంబానికి సీఐ వెంకట కొండారెడ్డి ఎస్ఐ రవీంద్రబాబు పోలీసు సిబ్బంది తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. సతీష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని సీఐ తెలిపారు.

## ఎస్సారైటీ విద్యార్థులు ప్రాంగణ ఎంపికలలో ఉద్యోగాలకు ఎంపిక



**ప్రొద్దుటూరు రూరల్, సూర్య వాస్తవం:** స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబర్ 19న జరిగిన ప్రాంగణ ఎంపికలలో కళాశాల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. బెంగళూరుకు చెందిన గ్లోబల్ క్విస్ట్ టెక్నాలజీస్ వారు బిటెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచులకు ఫ్రీ ట్రైనింగ్ కమ్ ఇంటర్న్ షిప్ పోస్టులకు ఆన్లైన్ లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఈఈఈ లో నిఖిత, రేణుక, సిఎస్ఈ లో నఫీషా, వెంకట మాధవ్, ఈసిఈ నందు నాగవైష్ణవి గురువారం ఆఫర్ లెటర్ అందించారని వివరించారు. మూడు నెలల శిక్షణ అనంతరం 3 నుండి 4 లక్షల వార్షిక వేతనం అందిస్తారని తెలిపారు. విద్యార్థులను టిపిఓ సునీల్, ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్‌ఓడిలు అభినందించారు.

# ఇకపై రాచరికపు పోకడలకు స్వస్తి

**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇకపై రాజరికపు పోకడలు కనిపించవు. న్యాయ స్థానాలలో న్యాయమూర్తుల తరహాలో సబ్ రిజిస్ట్రార్లు కూర్చొనే విధానానికి చెల్లు చీటి పలికేలా రిజిస్ట్రేషన్ల శాఖ నిర్ణయం తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల రూపురేఖల మార్పునకు సంబంధించి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా తాజా అదేశాలు జారీ చేశారు. పెద్ద కుర్చీలు.. ఎర్రని బల్లలు.. ప్రత్యేకపోడియం మాయమయ్యాయి. సబ్ రిజిస్టర్ కార్యాలయము సగటు మనిషికి అందుబాటులోకి వచ్చిందని చెప్పాలి. ప్రజలకు చేరువగా పరిపాలన ఉండాలన్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంకాక్షల మేరకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ తీసుకున్న ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉన్న విధానాలను సమూలంగా మార్చినట్లు అయ్యింది. ప్రస్తుత విధానం అమర్యాదకరంగా ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అంతర్యం పెంచేలా ఉందన్న విషయాన్ని గుర్తించిన రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ విధానంలో సమూల మార్పునకు శ్రీకారం చుట్టారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్నట్టుగానే సబ్ రిజిస్ట్రార్లు కూర్చునే విధానం ఉండేలా సిసోడియా ఇచ్చిన ఆదేశాలు అమలవుతున్నాయి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ, మిషనర్ శేషగరి బాబు ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పని పూర్తి చేశారు. నేరుగా జిల్లా రిజిస్ట్రార్లతో చర్చించారు. ఆది, సోమ రెండు రోజులు సెలవు దినాలు రావటంతో మంగళవారం నాటికే కొత్త రూపుతో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు కనిపించేలా వేగవంతమైన చర్యలు చేపట్టారు.




సబ్ రిజిస్ట్రార్లు కూడా సామాన్యులేననే భావన ప్రజల్లో కలిగేలా రెవెన్యూశాఖ చేపట్టిన కసరత్తు మంచి ఫలితాలను ఇస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదు. సబ్ రిజిస్ట్రారు ప్రత్యేక ఎత్తైన పోడియం, బల్ల చుట్టూ ఉండే ఎర్రని వస్త్రం ఇకనుంచి కనిపించవు. సబ్ రిజిస్ట్రార్ కుర్చీ సైతం సగటు అధికారి మాదిరే ఉంటుంది. కుర్చీ, బల్లకు ప్రత్యేక వేదిక ఉండదు. నేల ఎత్తులోనే అవి ఉండాలని, చుట్టూ ఎలాంటి పార్టిషన్ ఉండకూడదని సిసోడియా స్పష్టమైన అదేశాలు ఇచ్చారు. దీంతో సబ్ రిజిస్ట్రారికి ప్రజలకు మధ్య టేబుల్ తప్ప మరేమీ అడ్డంగా ఉండదు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన ప్రజలు, వారి కంటే ఎత్తులో ఉన్న సబ్ రిజిస్ట్రార్ పోడియం ముందు నిలబడి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయటం ఇప్పటి వరకు అమలులో ఉన్న విధానం. సామాన్య ప్రజలకు గౌరవం దక్కాలి: కాగా.. భూములు రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుండగా, సామాన్య ప్రజలకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అత్యధిక గౌరవం దక్కాలన్నది ప్రభుత్వ భావనగా ఉంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండేలా ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తగిన మర్యాదలు ఇవ్వాలని మెమో జారీ అయ్యింది. సబ్ రిజిస్ట్రార్ ముందుసరిపడా కుర్చీలు అందుబాటులో ఉంచడం ద్వారా రిజిస్ట్రేషన్ కు వచ్చిన ప్రజలు కూర్చుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. తాజా ఆదేశాల ఫలితంగా రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యే వరకు కొనుగోలు, అమ్మకం దారులు నిలబడవలసిన అవసరం ఉండబోదు. లావాదేవీల సమయంలో సబ్ రిజిస్ట్రార్ సమక్షంలో కూర్చునే పని పూర్తి చేయించుకోవచ్చు. ఇటీవల సిసోడియా, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి పరిశీలించారు. క్షేత్రస్థాయి పర్యటనలు నేపథ్యంలో అక్కడి బ్రిటీష్ పోకడలను గుర్తించి మార్పులు తప్పనిసరని భావించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జిల్లాలోని కడప, ప్రొద్దుటూరు, బద్వేల్, జమ్మలమడుగు, కమలాపురం, ముద్దనూరు వద్దే అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో మార్పులు జరిగాయి. నేటి నుంచి ఫ్రెండ్లీ రిజిస్ట్రేషన్లు జరగనున్నాయని అధికారులు చెబుతున్నారు. ఏది ఏమైనప్పటికీ బ్రిటిష్ కాలం నాటి రాచరికపు పోకడలకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి చెప్పడం అభినందనీయం.

# భారతదేశ అభివృద్ధికి అబ్దుల్ కలాం సేవలు అమోఘం

### - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా

**మదనపల్లె క్రైమ్, సూర్య వాస్తవం:** భారతదేశ క్షిపణి సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి డాక్టర్ అబ్దుల్ కలాం అని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. మంగళవారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం సమీపంలోని ఓ సామాన్య కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా, క్షిపణి శాస్త్రవేత్తగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. 1998లో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజపేయి నేతృత్వంలో ఆపరేషన్ శక్తి పేరిట పోఖ్రాన్- అణుపరీక్షలను విజయవంతంగా నిర్వహించి భారతదేశాన్ని పూర్తిస్థాయి అణ్వస్త్ర దేశంగా మారడంలో ఆయన పాత్ర అమోఘమైందన్నారు. నేటి శాస్త్రవేత్తలు ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంఈఓలు ప్రభాకర్ రెడ్డి,రాజగోపాల్, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి, ఎస్.ఎం.రఫీ, జేసిబీ మధుసూదన్ రెడ్డి, షంషీర్, కంచర్ల మల్లికార్జున నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సహదేవ నాయుడు, నాగార్జున బాబు, సంగం శ్రీనివాసులు, గౌస్ అజాం, జీవి నాయుడు, బాలమాలి శేఖర్, మల్లికార్జున, ఎన్ఎల్ఎఫ్ ఫౌండేషన్ లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం భారతీయులందరికీ ఆదర్శం

**లక్కిరెడ్డిపల్లి, సూర్య వాస్తవం:** బహుముఖ ప్రజ్ఞాశీలి, రచయిత,మిస్సైల్ మ్యాన్, గొప్ప శాస్త్రవేత్త దేశానికి రాష్ట్రపతిగా సేవలందించిన మహనీయుడు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని రాజంపేట పార్లమెంటరీ డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫినాయక్ పేర్కొన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం 93 వ జయంతిని పురస్కరించుకొని లక్కిరెడ్డిపల్లిలో డాక్టర్ షఫినాయక్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ షఫీ నాయక్ మాట్లాడుతూ భారత జాతి గర్వించదగిన విలక్షణ వ్యక్తిత్వం,నిరాడంబరమైన జీవనం కలిగిన మరుపురాని మహా మనిషి కలాం అని, స్వామి వివేకానంద తర్వాత అంతటి వ్యక్తి అబ్దుల్ కలాం అని అన్నారు. దేశంలోని యువతనే కాదు ప్రపంచంలోని విద్యార్థులకు ఆదర్శంగా ఆయన జన్మదినమైన అక్టోబర్ 15 న ప్రపంచ విద్యార్థుల దినోత్సవం గా జరుపుకుంటారని ఆయన తెలిపారు. దేశభక్తికి నిలువెత్తు



నిదర్శనమే కలాం జీవితం. ఆయన నడిచిన బాట మాట్లాడిన ప్రతి మాట స్ఫూర్తిదాయకమని, కలాం కన్న కలలు సాకారం చేయ ప్రయత్నిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి, నాగరాజా, గోవిందు వెంకటేశు, పవన్, మస్తాన్ పాల్గొన్నారు.

## గ్రామలాభివృద్ధితోనే దేశాభివృద్ధి



**దువ్వూరు, సూర్య వాస్తవం:** గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని జాతిపిత మహాత్మగాంధీ ఏనాడో తెలియజేశారని, అలాంటి గ్రామాల అభివృద్ధితోనే దేశం అభివృద్ధి చెందుతుందని దువ్వూరు మండల అభివృద్ధి అధికారి సి.రామకృష్ణ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నారని, జిల్లా నీటి యాజమాన్య సంస్థ కడప వారి సూచనల మేరకు ఈ నెల 14వ తేదినుంచి 21వ తేది వరకు ఆయా గ్రామాలలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద పనులను ప్రారంభించినట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. అందులో భాగంగా మంగళవారం కృష్ణం పల్లి గ్రామ పంచాయతీలో 5 లక్షల అంచనా వ్యయంతో సిమెంటు రోడ్డును ప్రారంభించారు. కానగూడూరు పంచాయతీలో 12 లక్షల రూపాయలతో, జిల్లెళ్ళ పంచాయతీలోని పెద్ద బాకరపురములో 5 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు కు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో వసంత కుమార్, మండల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి సుబ్రహ్మణ్యం, ఉపాధిహామి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, నాయకులు తోట శేషయ్య రాయల్, బోధనపు శివకుమార్, రమణయదవ్, మాబువల్లి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## కాలేజీలోనే విషం తాగిన విద్యార్థిని



**మదనపల్లె క్రైమ్ సూర్యా వాస్తవం:** మదనపల్లె పట్టణంలోని విశ్వహిత డిగ్రీ కాలేజ్‌లో విద్యార్థిని విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. వన్ టౌన్ సిఐ చాంద్ బాషా కథనం మేరకు.. మదనపల్లె మండలం, దుబ్బిగానిపల్లెకు చెందిన ఓ విద్యార్థిని (19) పట్టణం లోని విశ్వహిత కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతోంది. కాలేజీలో ఏం జరిగిందో ఏమో.. కళాశాలలోని ఓ గదిలో ఉన్న బాత్రూంలోకి వెళ్లి పినాయిల్ తాగి విద్యార్థిని ఆత్మహత్యయత్నం చేయగా తోటి విద్యార్థులు పోలీసుల సాయంతో వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించారు. కళాశాలలో యాజమాన్యంతో పాటు ఓ విద్యార్థిని లైంగికంగా వేధించడంతో తండ్రి కూడా లేని ఆ పేద విద్యార్థిని చిన్న మనసులు చేసుకుంది. జీవితంపై విరక్తి చెంది బలవన్ మరణానికి ఎక్కించింది. ఘటన సమాచారం అందుకున్న వన్ టౌన్ సీఐ చాంద్ బాషా ఆసుపత్రికి చేరుకుని బాధితురాలికి మెరుగైన వైద్య సికితలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటూ ఉంది. కేసు దర్యాప్తులో ఉందని సీఐ తెలిపారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలిపిన వాల్మీకి సంఘం కృతజ్ఞతలు



**కుప్పం -సూర్య వాస్తవం:** రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు కుప్పం నియోజకవర్గ వాల్మీకి సంఘం సభ్యులు కృతజ్ఞతలుతెలిపారు. రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు, రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షుడు పూల నాగరాజుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో వారు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నంతో కలిసి పాత్రికేయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుడుపల్లి మాజీ జెడ్పీటీసీ బేటప్ప నాయుడు, కుప్పం మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ జిమ్ దాము,ప్రేమ్ కుమార్, కాణిపాకం దేవాలయ మాజీ పాలక వర్గం సభ్యుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### జిల్లా ఎస్పీ వీఎన్ మణికంఠ చందోలు



**చిత్తూరు -సూర్య వాస్తవం:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్.పి వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్ ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్.పి ని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరిత గతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని సంభందిత అధికారులకు ఆదేశించారు.

## వరద బాధితులకు రూ.86,100 ఆర్థిక సాయం



**చిత్తూరు -సూర్య వాస్తవం:** మంగళవారం జిల్లా సచివాలయంలోని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని కలిసి జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం తరపున వరద బాధితుల సహాయార్థము సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ 86,100/- డి డిని చిత్తూరు జిల్లా కలెక్టర్‌కి అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు, చిత్తూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా ప్రధానోపాధ్యాయ సంఘ అధ్యక్షులు బి.అరుణ కుమార్ ప్రధాన కార్యదర్శి రవీంద్రారెడ్డి, కోశాధికారి హేమాద్రి, రాష్ట్ర కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు సాయం



**చిత్తూరు -సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగించాయి. ఈ విపత్తు వల్ల అనేక మంది నిరాశ్రయులై, జీవితాలు దెబ్బతిన్నాయి. బాధితులను ఆదుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సహాయం చేయడంలో ముందుకు వచ్చారు. ఈ క్రమంలో చిత్తూరు జిల్లాలో విశ్రాంత పోలీస్ అసోసియేషన్ వారు తమ వంతు సాయంగా రూ.35 వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్‌కి ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. తమ సహాయంతో మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ ప్రశంసిస్తూ, "మీరు చూపించిన సేవాభావం అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలి" అని, ఉద్యోగంలో ఉన్నప్పుడే కాదు రిటైర్ అయిన తరువాత కూడా ప్రజలకు సేవ చేయడానికి పోలీసులు ఎప్పుడూ ముందుంటారని మరోసారి నిరూపించిన విశ్రాంత పోలీసు అసోసియేషన్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్స్పెక్టర్ ఫ్రెడ్రిక్, ఎస్. ఐ మురళి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు అధికారులను అప్రమత్తం చేశాం

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు -సూర్య వాస్తవం:** జిల్లాలోని అన్నిశాఖల అధికారులను అప్రమత్తం చేసాం. అందరూ వారి వారి ప్రధాన కార్య స్థానంలో ఉంటున్నారు. రెవెన్యూ, పోలీసు మండల స్థాయిలోని అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ సమన్వయంతో పని చేసేందుకు తగు ఆదేశాలు జారీ చేసాం. జాతీయ రహదారుల్లో వర్షాల వల్ల ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపడుతున్నాం. భారీ వర్షాల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితుల పై ప్రతి మూడు గంటలకు ఒకసారి నివేదికను తీసుకొంటున్నాం. పంట ఉత్పత్తులకు నష్టం కలవకుండా ముందస్తు చర్యల్లో భాగంగా రైతులను అప్రమత్తం చేశాం. ఈరోజు సాయంత్రం నుంచి బుధవారం, గురువారం రోజుల్లో భారీ స్థాయిలో వర్షాలు చూసే అవకాశం ఉంది విపత్తు పరిస్థితులను తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077356... ల్యాండ్ ఫోన్ నెంబర్ 08572-242777

ఈ నెల 15,16వ తేదీలలో పాఠశాలలకు సెలవులు ప్రకటించాం

వర్షాలు కురిసే సమయంలో ప్రజలు ఇంటికే పరిమితం కావాలి. అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండండి. ఎప్పటికప్పుడు పరిస్థితులపై రెవెన్యూ, పోలీసు,అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంకు ఘన నివాళి



**కుప్పం -సూర్య వాస్తవం:** స్థానిక కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అతి నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం పేదరికాన్ని అనుభవిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అలంకరించి తన పదవికే వన్నె తెచ్చారు. సైన్స్ రంగంలో తాను సాధించిన విప్లవాత్మకమైన ఫలితాలు ప్రపంచ దేశాలకు భారత దేశ గొప్పతనాన్ని తెలియజేసేలా చేశారు. అలాగే కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా సి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... విద్యార్థులు తమకు కలిగే సందేహాలను నివృత్తి చేసుకోవడంలో అధ్యాపకుడిగా తను మరణించే సమయం వరకు అధ్యాపకు వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి కలాం గారని కొనియాడారు. అలాగే తెలుగు విభాగాధిపతి డా. ఏ చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వినూత్నమైన ప్రతిభ కనబరిచి మిస్సైల్ మ్యాన్‌గా భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాన్ని అత్యున్నత స్థాయికి తెచ్చిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి కలాం గారని తెలియజేస్తూ విద్యార్థులందరూ అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకొని వినూత్నమైన విద్యా విధానాన్ని అభ్యసిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితువుపలికారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుదర్శనం, డా గొర్రెల నాగరాజు, డి ఈశ్వరా చారి, సి శ్రీనివాసులు, బి పి సుబ్రమణ్యం, సోమశేఖర్, ఆర్ నాగరాజు, బాలకృష్ణ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కలాంకు నివాళులు అర్పించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండండి

### చెరువులు, కాలువలు పరిశీలించిన కమిషనర్ నరసింహ ప్రసాద్



**చిత్తూరు -సూర్య వాస్తవం:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ చెప్పారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మంగళవారం ఉదయం కమిషనర్ నగరంలో పలు ప్రాంతాల్లో పర్యటించి తనిఖీలు చేపట్టారు. నగర శివారులోని బుడమాల చెరువును కమిషనర్ తనిఖీ చేశారు. చెరువులో ప్రస్తుతం నీటిమట్టం ఎంత ఉంది? నీటిమట్టం పెరిగితే నీరు నివాస ప్రాంతాలకు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రధానంగా గతంలో భారీ వర్షాలు వచ్చినప్పుడు నీరు నిల్వ చేరిన లోతట్టు ప్రాంతాల్లో అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య, ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. చిన్న, పెద్ద కాలువల్లో నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమాచారం అందివ్వాలన్నారు. నీవానది పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో అత్యవసర సమయాల్లో నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబరు 9849907885 సమాచారం ఇవ్వాలని కమిషనర్ కోరారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలను సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు





**కుప్పం -సూర్య వాస్తవం:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విడుదల చేసిన నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వి ద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిం చినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ వి. నారాయణ మూర్తి ఓ ప్రకటనలో తెలియజేశారు. బీఎస్సీలో అభిత 9.13, వెన్నెల8.85, జ్యోతి 8.09, చందన 8.60, దామిని8.53, సంధ్య8.20,రమ్య8.01,కరుణశ్రీ8.74,పూర్ణిమ8.66, ఝాన్సీ8.46,వందన8.09 గ్రేడ్ పాయింట్లు సాధించారని తెలిపారు. అదే విధంగా బి.కాంలో వెంకటేష్8.39, సంధ్య 8.34, ఐశ్వర్య 8.29 గ్రేడ్ పాయింట్లు సాధించారు. బి.ఏలో భూమిక7.8, మేఘన 7.1 పాయింట్లు సాధించారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వి.నారాయణ మూర్తి, అధ్యాపకులు ప్రదీప్ కుమార్,రాజ్యలక్ష్మి, చంద్రబాబు తదితరులు అభినందించారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### - తహసీల్దార్ బాబు రాజేంద్రప్రసాద్



**బంగారుపాళ్యం -సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురిసే సమయంలో ప్రజలు ఇంటికే పరిమితం కావాలని అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు,చెరువులు వద్దకు ఎవరు వెళ్లరాదని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలన్నారు. రెవిన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులోనే ఉంటారన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజలు తమకు ఏవైన సమస్యలు ఉంటే చెప్పుకోవడానికి సహాయం కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077127.

## కలెక్టర్‌తో జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారి భేటీ



**చిత్తూరు -సూర్య వాస్తవం:** నూతనముగా బాధ్యతలు చేపట్టిన జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి రాఘవులు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. అనంతరం జిల్లా సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుతం జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం అద్దె భవనములో ఉందని తెలిపారు. పాత కలెక్టరేట్ లో ఉన్న శాఖల్లో జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయానికి భవనం కేటాయించాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి భవనం కేటాయింపునకు అనుమతి ఇచ్చారని తెలిపారు.

# పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం

**నంద్యాల, సూర్య వాస్తవం ప్రతినిధి:** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గోస్పాడు మండలం ఎస్ నాగులవరం గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి పనులను మంత్రి ఫరూక్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్ నాగులవరం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద 10 లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, పల్లె పండగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని, గ్రామాల్లో ప్రజల మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు ఎప్పటికప్పుడు సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారానికి కృషి చేయడమే జరుగుతుందని అన్నారు.గ్రామాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలకే 4500 కోట్ల రూపాయల నిధులతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టిందని, ఎన్నికల ఇచ్చిన



హామీలన్నీ దశలవారిగా నెరవేరుస్తామని మహిళలకు దీపావళి కి ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,టిడిపి గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , టిడిపి నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , నరేంద్ర రెడ్డి , సుధాకర్ , నాగేశ్వర్ రెడ్డి , మహానంది రెడ్డి , గిరినాథ్ సెంటర్ నాగేశ్వరరావు , అడ్వకేట్ బాబురావు , చాబోలు ఇలియాస్ , గుర్రప్ప, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి అబ్దుల్ కలాం

**రాయచోటి, సూర్య వాస్తవం:** ది గ్రేట్ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ అని పార్లమెంట్ సభ్యుడు మిధున్ రెడ్డి, వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి లు అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ 93 వ జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ విలువలకు ప్రత్యేకగా దేశ శాస్త్ర విజ్ఞాన రంగానికి మార్గదర్శిగా అబ్దుల్ కలామ్ నిలిచారని కితాభిచారు. రాష్ట్రపతిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని, ప్రతి ఒక్కరు ఆయన మార్గంలో నడవాలని అన్నారు. కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే లు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రా రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తోపాటు డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, రాయచోటి జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, కోడూరు వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు



బేపారి మహమ్మద్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు రియాజ్ రెహమాన్, జిల్లా పరిధిలోని కౌన్సిలర్లు ఎంపిటీసీ లు, సర్పంచులు , వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్‌లో భారతరత్న అబ్దుల్ కలాం జయంతి

**నంద్యాల, సూర్య వాస్తవం ప్రతినిధి:** భారతరత్న మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నిర్వహించే ప్రపంచ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముగ్గురు దివ్యాంగ విద్యార్థులకు అయిదు వేల రూపాయలు ఉపకార వేతనాలుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఉపకార వేతనాల దాత కశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. అబ్దుల్ కలాం ఆదర్శంగా విద్యార్థులు గొప్ప లక్ష్యాలను నిర్ణయించుకుని క్రమశిక్షణతో, అంకిత భావం, అకుంఠిత దీక్ష తో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే గొప్ప విజయాలు సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు తాము సాధించే వ్యక్తిగత విజయం సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని, అప్పుడే



ఆ విజయానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. ఈ లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్,జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కూర ప్రసాద్,సోమేశుల నాగ రాజు, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, బాల అకాడమీ రవీంద్ర, మేడా చంద్రశేఖర్, సుధీర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# ‘పల్లె పండుగ’ తో గ్రామాలకు నూతన శోభ

**రాయచోటి, సూర్య వాస్తవం:** రాయచోటి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రమైనచిన్న మండెం లో ‘పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణానికి మంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పల్లె పండుగతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించు కోనుందన్నారు. ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి



కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు, కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, తదితరులు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినందుకు మంత్రి కు స్థానికులు అభినందించారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా మార్చడమే లక్ష్యం



**రాయచోటి,సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం అన్నమయ్య జిల్లాలోని పార్టీ నియోజకవర్గ స్థాయి సమన్వయకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన చర్యల గురించి ఎంపీ మిధున్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండికోట శ్రీ కాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమరనాధ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీ నివాసులు,చింతల రామచంద్రారెడ్డి,రెడ్డప్ప గారి రమేష్ కుమార్ రెడ్డి, మదనపల్లె ఇంచార్జీ నిసార్ అహమ్మద్ లు విస్తృతంగా చర్చించారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీల ఏర్పాటు, అనుబంధ సంఘాల కమిటీల నియామకాలను కూడా నియోజకవర్గాల ఇంఛార్జీల సూచనలతో, జిల్లా సీనియర్ నాయకుల సలహాతో త్వరలోనే పూర్తి చేయాలని, ప్రతి పదహైదు రోజులకొకసారి నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యకర్తలు, నాయకులుతో సమావేశాలు నిర్వహించాలని వారు నిర్ణయించారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తోడుగా నిలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని జిల్లాలో తిరుగులేని శక్తిగా మార్చడమే తమ లక్ష్యమని నేతలు తెలిపారు. మాజీ ఎంఎల్సి నరేష్ కుమార్ రెడ్డి, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జెడ్ పి టి సివెంకటేశ్వరరెడ్డి ,మైనారిటీ జిల్లాఅధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# షర్మిళ రాజకీయం షురూ...!



**కడప, సూర్య వాస్తవం:** వైయస్ షర్మిళ అంటే తెలియని వారుండరు. నేటి రాజకీయాల్లో ఈమె మాట ఎప్పుడూ వినిపిస్తూనే ఉంది. ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఉన్న వైయస్ షర్మిళ .. తన రాజకీయ భవిష్యత్ కోసం వడివడిగా అడుగులు వేస్తున్నారనే చెప్పవచ్చు. అయితే పొలిటికల్ ఫ్యామిలీ నుండి వచ్చినా షర్మిళ గురి.. ఏకంగా సీఎం సీటు అయినప్పటికీ ఆ అదృష్టాన్ని పరిక్షించుకోవడానికి ఇంకా సమయం ఉంది. అప్పటిలోగా తాను బలాన్ని పెంచుకోవాలని, ఏపీలో నెంబర్–2 పార్టీగా కాంగ్రెస్ ఉండాలన్న భావనతో షర్మిళ ముందడుగు వేస్తున్నా.. అది ఫలించేనా లేదా అన్నది ఎన్నికల సమయంలో పరిస్థితులను బట్టి చెప్పవచ్చని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.ఏపీలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేతబట్టిన షర్మిళ.. దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ కుమార్తెగా రాష్ట్ర ప్రజలందరికీ సుపరిచితమే. తన అన్న వైయస్ జగన్ వైసీపీని ఏర్పాటు చేసిన సమయంలో షర్మిళ బ్యాక్ బోన్ అని చెప్పవచ్చు. జగన్ అరెస్ట్ సమయంలో.. నేనున్నా అంటూ రాష్ట్ర పాదయాత్ర నిర్వహించారు ఆమె. ఆ సమయంలో వైసీపీ నెంబర్–2 నేత షర్మిళ అనుకున్నారు అంతా. కానీ పార్టీ అధికారంలోకి రాగానే ఆమె సైడ్ అయ్యారు అలాగే సైలెంట్ అయ్యారు.పొలిటికల్ గా రాణించాలని, ప్రజాసేవలో ఉండాలనే భావన ఉన్న షర్మిళ.. అనూహ్యంగా తెలంగాణలో కొత్త పార్టీ స్థాపించారు. మారిన రాజకీయ పరిణామాలతో ఆమె కాంగ్రెస్ వైపుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక్కడే కాంగ్రెస్ వేసిన వ్యూహం ఫలించిందని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ఏపీలో అధికారంలో ఉన్న జగన్, ఎదురుతిరిగి పార్టీ ఏర్పాటు చేసుకోగా.. అన్నకు పోటీగా చెల్లెలిని రంగంలోకి దింపింది కాంగ్రెస్ అధిష్టానం. ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ప్రకటించి.. ఆల్ పొలిటికల్ పార్టీస్ కి షాకిచ్చిందని చెప్పవచ్చు.ఇటీవల జరిగిన ఎన్నికల సమయంలో అన్ని నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెట్టడంలో షర్మిళ విజయవంతమయ్యారు. కడప ఎంపీగా బరిలో నిలిచిన షర్మిళ దురదృష్టవశాత్తు ఓటమి చవిచూసినా.. గట్టిపోటీ ఇచ్చారని చెప్పవచ్చు. నెక్ట్స్ ఎలక్షన్స్ సమయానికి తనదైన శైలిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకొని.. తన బలం నిరూపించుకొనేందుకు షర్మిళ ఇప్పటి నుండే పావులు కదుపుతున్నారని పొలిటికల్ టాక్.11 స్థానాలకు పరిమితమైన వైసీపీ.. ప్రజల్లోకి వెళ్లేందుకు ఇప్పటి నుండే గ్రామాల బాట పట్టే అవకాశం ఉంది. దీనికి కారణం పార్టీ వలసల నివారణే అన్నది పొలిటికల్ విశ్లేషకుల అంచనా. వైసీపీ నుండి కాంగ్రెస్ లోకి వలసలు అంత ఈజీ కానప్పటికీ.. చాలా వరకు వైసీపీ నేతలు కాంగ్రెస్ వైపుకు చూస్తున్నారని, కానీ ఎన్నికలకు రెండేళ్లు ముందు పార్టీ తీర్థం పుచ్చుకొనే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులే తెలుపుతున్నారు. అయితే ఇటీవల కూటమి, వైసీపీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్న షర్మిళ.. సైలెంట్ గా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్ బలం పెంచుకొనే పనిలో ఉన్నారట. ఎలాగైనా నెక్ట్స్ ఎన్నికల సమయానికి తాను అనుకున్న టార్గెట్ చేరుకోవాలని భావిస్తున్న షర్మిళ.. కోరిక నెరవేరుతుందా.. లేదా వేచి చూడాలి. అప్పటిలోగా రాజకీయ ముఖచిత్రంలో ఎన్ని మార్పులు జరుగుతాయో కదా..

# ఢిల్లీలో దీపావళి క్రాకర్స్ బ్యాన్

**న్యూఢిల్లీ, సూర్య వాస్తవం:** ఏటా అక్టోబర్– నవంబర్ వస్తే చాలు. దేశమంతటా వాతావరణం ఒకలా ఉంటుంది. దేశ రాజధాని దిల్లీలో మాత్రం మరోలా ఉంటుంది. జాతీయ స్థాయిలోనే అత్యధిక స్థాయిలో పొల్యూషన్ ఉండే దిల్లీలో ఈసారి పండక్కి ముందే ప్రభుత్వం కఠిన ఆంక్షలు విధించింది.దసరా పండుగ అయిపోయింది. ఇప్పుడు చిన్నా పెద్దా సహా అందరి దృష్టి దీపావళిపైనే ఉంది. మరో రెండు, మూడు రోజుల్లో టపాసుల షాపులు జోరుగా అమ్మకాలు ప్రారంభించనున్నాయి.అయితే ఊహించని రీతిలో ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించింది. దీపావళికి టపాసులు ఎవరూ కాల్చొద్దని సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. అసలు టపాసుల షాపులు సైతం పెట్టొకూడదంటూ ఆర్డర్స్ పాస్ చేసింది.ఫలితంగా ఈ దీపావళిని కొవ్వొత్తులతో జరుపుకోవాలని దిల్లీ ప్రభుత్వం సూచించింది. ఇదా ఎందుకు చేస్తుందని అనుకుంటున్నారా. నానాటికీ పెరిగిపోతున్న వాయు కాలుష్యాన్ని కాస్త తగ్గించేందుకు దిల్లీ సర్కార్ కదిలింది.సహజంగా దీపావళికి వారం రోజుల ముందు దిల్లీలో ఉండే వాతావరణ పరిస్థితులు ఈసారి 15 రోజుల ముందే కనిపిస్తున్నాయి. రెండు రోజులుగా క్రమంగా పెరుగుతూ వస్తోంది. దిల్లీలో వాయి కాలుష్యం అక్టోబర్ 14 నాటికే విజృంభిస్తోంది.ఇలాంటి సమయంలో దీపావళికి టపాసులు కాల్చితే అసలు దిల్లీ మహానగరం వ్యాప్తంగా పీల్చుకునేందుకు గాలే ఉండదు. అందుకే ఈసారి టపాకాయలు ఎవరూ కాల్చొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.2025, జనవరి ఒకటో తేదీ వరకు దిల్లీలో టపాసులు తయారు చేయటం, నిల్వ చేయటం, అమ్మటంపై నిషేధం విధించింది. ఎవరైనా నిబంధనలు ఉల్లఘిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పర్యావరణ మంత్రి గోపాల్ రాయ్ హెచ్చరించారు. వాళ్లకు భారీ జరిమానా సైతం విధిస్తామని హెచ్చరించారు.

## నూతన వీఆర్వో గా భార్గవ నాయుడు



**పత్తికొండ, సూర్య వాస్తవం:** పత్తికొండ మండలం ముక్కెళ్ల నుండి దూదేకొండ నూతన వీఆర్వో గా భార్గవ నాయుడు మంగళవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన నిజాయితీకి నిలువుటద్దం. అయన ఎక్కడ పనిచేసిన నిబద్ధతతో తనకంటూ గుర్తింపు తెచ్చుకుంటాడు.

## గ్రామ సమస్యలను పరిష్కరిస్తామన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల



**డోన్, సూర్య వాస్తవం:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున బేతంచెర్ల మండల గెస్ట్ హౌస్ లో ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన గౌరవనీయులు డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బేతంచర్ల ఎమ్మార్వో, పోలీస్ శాఖ వారు, గ్రామ పంచాయతీ సిబ్బంది. టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## సుంకులమ్మ దేవరకి హాజరైన మన్నే గౌతమ్ రెడ్డి



డోన్, సూర్య వాస్తవం: డోన్ మండలం గుండాల గ్రామంలో జరుగుతున్న దేవర కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జగన్ ఆహ్వానం మేరకు సుంకులమ్మ దేవర పూజా కార్యక్రమునకు హాజరైన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ కుమార్ రెడ్డి మరియు టిడిపి నాయకులు,

## గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపడమే ప్రభుత్వ లక్ష్యం



**ప్యాపిలి, సూర్య వాస్తవం:** పల్లె పండుగ కార్యక్రమంలో పలు గ్రామపంచాయతీలో మెట్టుపల్లి, ఎన్ రంగాపురం, వెంగలాంపల్లి గ్రామ పంచాయితీలు అభివృద్ధి పథంలో నిలపడమే ప్రభుత్వ లక్ష్య అని ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఏఈ ప్రభాకర్, ఈఓఆర్ డి బాలకృష్ణ, ఏపీవో, రవీంద్ర వీరి ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధికి పాటుప డాల న్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్ల గ్రామపంచాయితీల్లో గ్రామ సభలను నిర్వహించిన అధికారులు ప్రజల సమస్యలను తెలుసుకుంటూనే పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రతి గామంలో సిసిరోడ్లు, వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడు గుంతలు ఇతరాత్ర అభివృద్ధి పనులను సత్వరమే మొదలు పెట్టాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం పల్లె పండుగ పంచా యితీ వార్షికోత్సవాలను నిర్వహిస్తూ ఉండడం శుభ పరిణామం అన్నారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయితీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టడం గర్వించ దగ్గ విషయం రాజకీయాల్లో అపార అనుభవం కలిగిన మన ముఖ్యమంత్రి పేరు పొందాలని ఆయన పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభజవృద్ధి చెందు తుందని ప్రజలంతా సుభిక్షంగా ఉంటా రన్నారు. అనం తరం ఆయా గ్రామ పంచాయితీల్లో సిసిరోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ర్యాగింగ్ ..సైబర్ క్రైమ్‌పై అవగాహన







**నంద్యాల సూర్య వాస్తవం ప్రతినిధి:** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పట్టణం టౌన్ పోలీసు స్టేషన్ పరిదిలోని గవర్నమెంట్ మెడికల్ కళాశాల నందు ర్యాగింగ్ చెయ్యడం వలన జరిగే పరిణామాలు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యాక్రమం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల టౌన్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి,మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు, నంద్యాల అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ లు ముఖ్యఅధిదులుగా,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జయమ్మ,వైస్ ప్రిన్సిపల్ ఆనంద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం అంటే ఒక వ్యక్తిని అవమానించడం, లేదా చికాకు లేదా భయం లేదా బెదిరింపు మొదలగునవి చెయ్యడం నేరమని,విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేదించడం జరిగిందని, ర్యాగింగ్ చెయ్యడం వలన విధ్యార్థి జీవితం నాశనంకావడం మాత్రమే కాకుండా మీపై మీ తల్లిదండ్రులు పెంచుకున్న నమ్మకం, వారి ఆశలు అడియాశాలుగానే మిగిలిపోతాయని, ఏదైనా విద్యార్థి ఏదైనా ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తించబడినట్లైతే వెంటనే సస్పెండ్ జరుగుతుందని మరియు విద్య సంస్థ నుండి డిబార్ చెయ్యబడం జరుగుతుందని వారి స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లను నిలిపివేయడం, ఈవెంట్‌లలో ప్రాతినిధ్యం నుండి డిబార్ చేయడం వారి ఫలితాలను నిలిపివేయడం ప్రయాణ రాయితీలు, క్యాంపస్ వంటి ప్రయోజనాలను ఉపసంహరించు కోవడం హాస్టల్ లేదా మెస్ నుండి సస్పెన్షన్ లేదా బహిష్కరణ వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ర్యాగింగ్ చెయ్యడం వలన ఒక్క సారి విద్యార్థి దశలో కేసు నమోదైతే ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగం పొందే అవకాశం ఉండదని తెలియజేశారు. ర్యాగింగ్ నిషేదంపై విద్య సంస్థల యజమానులకు విద్యార్తులకు అవగాహన కల్పించాలని,ఏదైనా ర్యాగింగ్ జరిగినట్లు వారి దృష్టికి వచ్చినట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని,దానిని కప్పిపుచే విదంగా చేసినట్లైతే యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రభుత్వం నుండి వారికి వచ్చే బెన్ఫిట్స్ నిలిపివేయ్యడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం సైబర్ క్రైమ్ నేరగాళ్ల పట్ల,సైబర్ క్రైమ్ నేరాల పట్ల, సైబర్‌స్టాకింగ్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలనారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక వ్యక్తిని (లేదా) వ్యక్తుల సమూహాన్ని వేధించడానికి ఫోటోలు, వీడియోలు ఇతర అభ్యంతరకర సందేశాలను ఇ-మెయిల్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి ఇతర సోషల్ మీడియాల ద్వారా పంపడం, పంపిస్తామని బెదిరించడం వంటివి సైబర్‌స్టాకింగ్ నేరాల క్రిందికి వస్తాయన్నారు అది నేరంగా పరిగణించడం జరుగుతుందని, ఆన్‌లైన్ లో పరిచయమయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దని, సైబర్ స్టాకింగ్ అనేది ముఖ్యంగా మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. చాలామంది మహిళలు వారి కీర్తి ప్రతిష్టలను, పరువును పోగొట్టుకుంటున్నారన్నారు. సోషల్ మీడియా ఖాతాలను యాక్సెస్ చేయడం ద్వారా ఆన్‌లైన్ కార్యకలాపాలు, వ్యక్తిగత సమాచారాన్ని నేరగాళ్లు తెలుసుకుంటున్నారన్నారు. జీపీఎస్, (లేదా) కొన్ని స్పైవేర్ లను ఉపయోగించి లొకేషన్ ను ట్రాక్ చేస్తున్నారన్నారు. సైబర్ స్టాకింగ్ గురికాకుండా సురక్షితంగా ఉండటానికి కొన్ని సూచనలు పాటించాలన్నారు. ఏదైనా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు ప్రైవసీ సెట్టింగ్‌ను సెట్ చేసుకోవడం మంచిదని సూచించారు. స్నేహితుల అభ్యర్థనను అంగీకరించే ముందు సోషల్ మీడియాలో ఆ వ్యక్తి యొక్క ప్రామాణికతను తనిఖీ చెయ్యడం మంచిదని తెలిపారు. అవసరం అయినప్పుడే మాత్రమే మొబైల్ లోని జీపీఎస్ వినియోగించాలని, మిగిలిన సందర్భాలలో ఎల్లప్పుడూ జీపీఎస్ ను ఆపివేయడం వల్ల స్టాకర్ మీ లొకేషన్ ను కనుగొనలేరన్నారు.

సోషల్ మీడియాలో పరిచయమయ్యే ఆన్‌లైన్ స్నేహితులను నమ్మవద్దన్నారు. ఆన్‌లైన్ లో పరిచయమైన స్నేహితులు మీ ఫొటోలు, వ్యక్తిగత సమాచారం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేసిన మీ ఫోటోలు,వీడియో లు ఇతర సమాచారం వారితో పంచుకోవద్దని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, ఫోటోలు , వీడియోలను సోషల్ మీడియాలో ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. మీ కార్యకలాపాలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేస్తున్నప్పుడు మీ లొకేషన్ ని ఎవరికి షేర్ చెయ్యవద్దన్నారు. ఎవరైన సైబర్ స్టాకింగ్ నేరాలకు పాల్పడుతున్నా, పాల్పడతారని అనుమానం వచ్చిన ఆలస్యం చెయ్యకుండా వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.

# దేశ భవిష్యత్తుకు నారీశక్తి అవసరం

**- బాలికల్లో దాగి ఉన్న నిద్రాణమైన శక్తిని వెలికితీయండి**
**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల, సూర్య వాస్తవం ప్రతినిధి: దేశ భవిష్యత్తు కోసం నారీ శక్తి అవసరత ఎంతైనా ఉందని ఆ దిశలో పయనించేందుకు మొక్కవోని దీక్షతో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థినులకు ఉద్బోధించారు. మంగళవారం కలెక్టరేట్లోని సెంటినరీ హాల్లో అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ జి. రాజకుమారి ముఖ్యఅతిథిగా పాల్గొంటూ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి లీలావతి, వరల్డ్ విజన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి తిరుపతిరావు, గర్ల్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ సువర్చల, డిప్యూటీ డిఎంహెచ్వో శారదాబాయి, అడ్వకేట్ హిమబిందు, మదర్ సొసైటీ ఫౌండర్ రామారావు, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థినిలలో సృజనాత్మకత ఆలోచనలు రేకెత్తించి ఏదైనా సాధించగలమన్న స్ఫూర్తిని తీసుకొచ్చారు. ప్రతిఏటా అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకుంటామని ఈ ఏడాది "దేశ భవిష్యత్తు కోసం బాలికల దృష్టి" అనే థీమ్ తో బాలికలు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఎన్ని సవాళ్ళు ఎదురైనప్పటికీ అకుంఠిత దీక్షతో ముందుకు వెళ్లి సాధించే తపన ఉండాలన్నారు. అకడమిక్ విద్యతో పాటు బాలికల్లో దాగి ఉన్న నిద్రాణమైన శక్తిని వెలికి తీసి ప్రోత్సహించే బాధ్యత తల్లిదండ్రులు, గురువులదేనని ఆమె తెలిపారు. విద్యార్థులు ఉత్తీర్ణతతో పాటు, పోటీ పరీక్షలకు కూడ సిద్ధమై తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు విశేష కృషి చేయాలన్నారు. వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని మరింత ప్రతిభ కనబరిచేందుకు విద్యార్థి దశ నుండే ఉత్సాహంతో ముందుకెళ్లాలన్నారు. ప్రతి విషయాన్ని విశ్లేషించి తెలియని విషయాలను మొహమాట పడకుండా ప్రశ్నించి తెలుసుకుంటే జీవితంలో స్థిరపడడానికి అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థి దశలో అనేక ఆకర్షణీయమైన వస్తువులపై మమకారం ఉంటుందని స్వశక్తితో ఆ వస్తువులను సంపాదించుకొనే కష్టపడే మనస్తత్వం కలిగి ఉండాలన్నారు. విద్యనభ్యసించే చదువుతో పాటు పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకొంటే సంబంధిత విషయాలపై సంపూర్ణ పరిజ్ఞానం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. గత ఐదారు సంవత్సరాల నుండి గమనిస్తే అబ్బాయిలు వద్దు అమ్మాయిలే జన్మించాలన్న ఆలోచనలతో తల్లిదండ్రులు ఉన్నారని భవిష్యత్తులో అమ్మాయిలే కావాలన్న దృక్పధానికి వచ్చే పరిస్థితులు ఉన్నాయన్నారు. అబ్బాయిలతో పాటు అమ్మాయిలను కూడా సమాన దృష్టితో చూసే ధోరణి తల్లిదండ్రులు కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. అనుకోని పరిస్థితులలో అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పుడు అమ్మాయిలకు సున్నితమైన నైపుణ్యాలతో పాటు ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు కలిగి ఉండే దిశలో శిక్షణ పొందాలన్నారు. మొబైల్ వినియోగంతో పాటు పుస్తక పఠనానికి కూడా అధిక ప్రాధాన్యత నిచి మానవతా, నీతి నైపుణ్యాల విలువలతో కూడిన పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. మంచి స్థాయిలో నిలబడాలన్న కలను సార్థకం చేసుకునేందుకు నిత్యం ప్రయత్నించాలన్నారు. దేశ భవిష్యత్తు, ఆర్థిక పరిస్థితి బలంగా ఉండాలంటే స్త్రీ శక్తి సేవలు అవసరమన్నారు. కుటుంబ అభివృద్ధితోపాటు సమాజ, జిల్లా, రాష్ట్ర,దేశ అభివృద్ధికి కూడా మహిళలు రాణించి పదిమందికి స్ఫూర్తిదాయకంగా వుంటూ తోటి వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రతి విద్యార్థిని నాయకత్వ లక్ష్యాలను అలవర్చుకొని తల్లిదండ్రులు, గురువులతో పాటు దేశం గర్వపడే స్థాయికి వెళ్లాలని ఆమె హితవు పలికారు. అంతకుముందు వివిధ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రదర్శించిన విద్యార్థులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. మహిళా సాధికారతపై స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఏర్పాటుచేసిన స్టాళ్లు ఆకర్షించే రీతిలో ఉన్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపీఎస్ఎస్‌డీసీఎల్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డిని కలిసిన టీఎస్ఎస్‌డీసీఎల్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి



డోన్, సూర్య వాస్తవం: విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ హెడ్ ఆఫీస్ నందు మంగళవారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి నీ తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ సుంకేట అన్వేషరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, ఇరు రాష్ట్రాల సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పలు విషయం పై సమావేశమై చర్చించుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ సమావేశంలో ఏపి సీడ్స్ ఎం.డి డిల్లి రావు "ఐఏస్ "మరియు సంబంధిత రెండు రాష్ట్రాల అధికారులు సమావేశంలో పాల్గొనడం జరిగింది.

## మోడల్ స్కూల్ విద్యార్థికి గాయాలు



డోన్, సూర్య వాస్తవం: డోన్ పట్టణ శివారులోని మోడల్ స్కూల్ విద్యార్థులను తరలించే ఆర్టీసీ విద్యార్థుల బస్సు మోడల్ స్కూల్ దగ్గర రివర్స్ తీసుకుంటున్న సమయంలో సీట్ల కోసమని త్వరపడి బస్సు ఎక్కడానికి ప్రయత్నిస్తూ ఓ విద్యార్థిని బస్సు కింద పడడంతో బస్సు చక్రం విద్యార్థిని కాలుపై స్వల్పంగా ఎక్కడం వలన కాలు విరగడం జరిగింది. విద్యార్థినికి డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. గత ప్రిన్సిపల్ విద్యార్థులను బస్సు ఎక్కించే వరకు ఉపాధ్యాయులు అక్కడే ఉండాలని క్రమశిక్షణ పాటించేవారని, ప్రస్తుతం ఉన్న ప్రిన్సిపాల్ అటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వలనే ఈ ప్రమాదం సంభవించిందని, ఇలాగే కొనసాగితే పెద్ద ప్రమాదాలు తలెత్తే అవకాశం లేకపోలేదని పిల్లల తల్లిదండ్రులు బాధను వ్యక్తం చేస్తున్నారు.

## చీరల పంపిణీ




**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** స్థానిక సూపర్ బజార్ లో మంగళవారం సంస్కృతి స్వచ్ఛంద వారి ఉచిత మగ్గం మరియు కుట్టు శిక్షణ కేంద్రంలో సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి చేతుల మీదుగా దాదాపు 200 చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ మహిళలందరు సుశిక్షితులై స్వావలంబన దిశగా అడుగులు వేసినపుడే దేశం అభివృద్ధి పథంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వికసిత ఫౌండేషన్ ఫౌండర్ శూలం లక్ష్మిదేవి, ట్రైనర్స్ లక్ష్మిదేవి, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను కలిసిన ఏసీపీ



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** మునిసిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం నందు అసిస్టెంట్ సిటీ ప్లానర్ గా బదిలీపై వచ్చిన నాగరాజు మంగళవారం స్థానిక నెహ్రూరోడ్డులోని తెలుగుదేశంపార్టీ కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పట్టణంలో అక్రమ కట్టడాలు మాస్టర్ ప్లాన్ ప్రణాలికను అమలుచేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని వాటిమీద ప్రత్యేక దృష్టిని పెట్టాలని ఏసిపి అధికారికి ఎమ్మెల్యే సూచించారు.

## బొమ్మిశెట్టికి గండికోట పుస్తకం అందజేత



**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరు పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం రచయిత, చరిత్ర పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్ కు 2013 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ ఉత్తమ పర్యాటక రచన అవార్డు పొందిన గండికోట పుస్తకాన్ని రచయిత, చరిత్ర పరిశోధకులు, ఉపాధ్యాయుడు తవ్వా ఓబుల్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ గోశెట్టి రామ్మోహన్ పాల్గొన్నారు.

## ఎదురులేని పాలెగత్తె పుస్తకం అందజేత

**మైదుకూరు, సూర్య వాస్తవం:** మైదుకూరు పట్టణం శ్రీహరి నగర్ లో ఉండే సాఫ్ట్వేర్ ఇంజనీర్ జయ నరసింహారెడ్డి (బాబు) కు తన స్వగృహంలో వన్నూరమ్మ ఎదురులేని పాలెగత్తె పుస్తకాన్ని రచయిత, చరిత్ర పరిశోధకులు బొమ్మిశెట్టి రమేష్ అందజేశారు.




## పంచాయతీల బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**ప్రొద్దుటూరు, సూర్య వాస్తవం:** వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిన పంచాయతీల బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మాజీ మండల అధ్యక్షులు నంద్యాల రాఘవరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కామనూరు గ్రామంలో ఉపాధి హామీ నిధులతో 16 లక్షల అంచనా వ్యయంతో పాఠశాల ప్రహరీ గోడ మరియు సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల విపత్తును ఎదుర్కొనేందుకు

# ఆధునిక సాంకేతికత వినియోగం

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**
**- జిల్లా యంత్రాంగం యావత్తు సదాసిద్ధంగా ఉండేలా స్వీయ పర్యవేక్షణ చేస్తున్న జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు**






**అన్నమయ్య, సూర్య వాస్తవం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాగల రెండు రోజులపాటు అన్నమయ్య జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ, అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనతో... భారీ వర్షాల విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా... రాజంపేట డివిజన్ రైల్వే కోడూరు మండలంలో చెరువులు, నదులు, గతంలో వరదలు వర్షాలకు గురైన కాలనీలలో తాజా పరిస్థితిని అంచనా వేయడానికి మంగళవారం డ్రోన్లను వినియోగించడం జరిగింది. జిల్లాలో 14 నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో... కోడూరుకు అత్యధిక వర్ష పాతం సూచన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవడానికి సెట్టిగుంట గ్రామ చెరువు, గుంజనా నది పరిధిలోని ధర్మపురం కాలనీ, ఆంజనేయ కాలనీ, గాండ్ల కాలనీ, నరసరాం పేటలలో డ్రోన్ల ద్వారా సర్వే చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయడం జరుగుతోంది. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగులు, బ్రిడ్జిల వద్ద నిన్నటికి నేటికి పరిస్థితుల్లో తేడా తెలుసుకోవడానికి డ్రోన్ల యొక్క వీడియో విజువల్స్, ఫోటోలు ఉపయోగపడుతున్నాయి. చెరువు కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టడానికి ఈ డ్రోన్ సాంకేతికత ఉపయోగపడుతుంది. వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించడం జరిగింది. వర్ష ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు, అవసరమైన చోట పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండలం, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై జేసి ఆదర్శ రాజేంద్రన్ తో కలిసి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ సమీక్షించడం జరుగుతోంది. వర్షాలు తగ్గేవరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.

**కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్:** భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి నందలి జిల్లా కలెక్టరేట్ నందు 08561-293006 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ లో 24/7 ప్రకారం సిబ్బందిని విధులకు నియమించడం జరిగింది.

# కలలు కనండి.. సాకారం చేసుకోండి



**మైదుకూరు, సూర్య వాస్తవం:** పదిమంది మిత్రులతో కూర్చుని ఒకరి గురించి చెడుగా మాట్లాడడం కన్నా ఒంటరిగా కూర్చుని ఒక మంచి పుస్తకం చదవడం మిన్న. జీవితంలో కష్టాలు వచ్చేది నిన్ను నాశనం చేయడానికి కాదు, నీలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను తెలుసుకోవడానికి – ఆ కష్టాలకు కూడా తెలియాలి నిన్ను జయించడం చాలా కష్టమని, మన జననం సాధారణమైనదే కావచ్చు కానీ, మన మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేలా ఉండాలి. వర్షం వస్తే పక్షులన్నీ వాటి వాటి గుళ్ళల్లో దాక్కుంటాయి. కానీ గద్ద మాత్రం వానకు అందనంత దూరంలో మేఘాల పైన ఎగురుతూ ఉంటుంది అలాగే నువ్వు కష్టం వచ్చిందని అక్కడే ఆగిపోకు మైదుకూరులోని వనిపెంటరోడ్ లో ఉన్న శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్ బి సురేష్ బాబు ఆదేశాల మేరకు వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్త మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఉత్తమ అవార్డు ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ దాకా శాస్త్రవేత్తగా మాజీ రాష్ట్రపతిగా ప్రొఫెసర్ గా రచయితగా ఏపీజే అబ్దుల్ కలాం జీవన ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయక మని, ఆయన జన్మదినోత్సవాన్ని యు ఎన్ ఓ అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని, భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అవార్డు కూడా వరించడం జరిగిందని, కలాం ఎప్పుడు చెప్పే మాటలు కలలు కనండి వాటిని సహకారం చేసుకోండి. అనే సందేశం ప్రతి ఒక్కరిలో ఆలోచన రగిలిస్తుందని పదిమంది మిత్రులతో కూర్చుని ఒకరి గురించి చెడుగా మాట్లాడడం కన్నా ఒంటరిగా కూర్చుని ఒక మంచి పుస్తకం చదవడం మిన్న జీవితంలో కష్టాలు వచ్చేది నిన్ను నాశనం చేయడానికి కాదు, నీలో దాగి ఉన్న శక్తి సామర్థ్యాలను తెలుసుకోవడానికి – ఆ కష్టాలకు కూడా తెలియాలి నిన్ను జయించడం చాలా కష్టమని మన జననం సాధారణమైనదే కావచ్చు కానీ, మన మరణం మాత్రం ఒక చరిత్రను సృష్టించేలా ఉండాలి. వర్షం వస్తే పక్షులన్నీ వాటి వాటి గుళ్ళల్లో దాక్కుంటాయి, కానీ గద్ద మాత్రం వానకు అందనంత దూరంలో మేఘాల పైన ఎగురుతూ ఉంటుంది అలాగే నువ్వు కష్టం వచ్చిందని అక్కడే ఆగిపోకు అని నిరంతరం విద్యార్థులకు సందేశాలు ఇస్తూనే ఉంటారని, వైవాహితుడిగా ఉంటూ నిరంతరం దేశ సేవలను చేయాలని తపనతో ఉండేవారని ఎప్పుడు ఆయన ముగ్గురు అమ్మలు అంటే నాకెంతో ఇష్టమని ముగ్గురు అమ్మల కథ ఒకటి సొంత అమ్మ మరొకరు సంగీతానికి అమ్మ ఎమ్ ఎస్ సుబ్బలక్ష్మి మరొకరు ప్రపంచానికి అమ్మయిన మదర్ థెరిసా అని చెప్పాడు. కలం శాకాహారి మద్యపాన వ్యతిరేకి బ్రహ్మచారి ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణను పాటించేవాడని, ప్రజలు తమ భార్య పిల్లలకు తమ పిల్లల పిల్లలకు ఆస్తులు సంపాదించి పెట్టడం కోసమే అవినీతి పరులు అవుతారని అంటూ అతను పెళ్లి చేసుకోలేదు ఇస్లాం ప్రకారమైతే ప్రతి ముస్లిం పెళ్లి చేసుకోవాలి. ఖురాన్ తో పాటు భగవద్గీతను కూడా చదువుతాడు. అతను మత ఘర్షణలను నిరసించే శాంతికాముకుడు మానవతావాది అతను తిరుక్కురల్లో చెప్పిన మార్గాన్ని అనుసరిస్తాడు. తన వ్యక్తిగత ఆస్తులలో పుస్తకాలు వీణ దుస్తులు ఒక సిడి ప్లేయర్ ఒక లాప్టాప్ మాత్రమే ఉండేదని, మరణాంతరం తన పెద్దన్నయ్యకు ఆస్తుల అప్ప చెప్పాడని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఐఐఎం శిలాంగ్లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు కలాం కుప్పకూలి పోయాడని 2015 జూలై 27 ఏడవ తేదీన 83 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించాడు. అని ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి దేశ సేవ ఈనాటి విద్యార్థులు అలవర్చుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయ బృందం వేణుగోపాల నాయక్, సురేంద్ర, రమేష్, విజయ్, గంగులయ్య, శేఖర్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి, ఆహ్లాదానికి మొక్కలు పెంచుదాం



**కడప సిటీ, సూర్య వాస్తవం:** ఆరోగ్యానికి, ఆహ్లాదానికి, వాతావరణ సమతుల్యతకు కీలకమైన మొక్కల పెంపకాన్ని, దానికి సంబంధించిన చైతన్యాన్ని పెంచడాన్ని తన కార్పొరేట్ లక్ష్యాలలో ఒకటిగా ఎల్ఐసి స్వీకరించిందని ఎల్ఐసి రీజినల్ మేనేజర్ (పి ఐఆర్) శ్రీమతి సరస్వతి గోప కుమార్ అన్నారు. స్థానిక ఎల్ఐసి డివిజనల్ కార్యాలయ ఆవరణలో 'ప్లాంట్ ఎ లైఫ్' కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఒక మొక్కను నాటారు. వాతావరణ సమతుల్యత దెబ్బ తినడం వల్ల అకాల వర్షాలు, ఆకస్మిక వరదలు, విపరీతమైన ఉష్ణోగ్రతల్లో తేడాలు సంభవిస్తున్నాయని, ఇవి ఉత్పాదక రంగాలను దెబ్బతీస్తున్నాయని అన్నారు. నాగరికతకు చిహ్నమైన మొక్కలు పెంచడం, కాలుష్యాన్ని నివారించడం, గ్రీన్ ట్రిబ్యునల్ ప్రమాణాలకు అనుగుణంగా పనిచేయడం ద్వారానే మనం ప్రతికూల క్లైమేట్ చేంజ్ ను అడ్డుకోవడం సాధ్యమన్నారు. ఈ స్పృహ మొత్తం సమాజంలో, ప్రజలలో అవసరమన్నారు. ఎల్ఐసి తన వంతుగా గత మూడు ఏళ్లుగా 'ప్లాంట్ ఎ లైఫ్' కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్, మార్కెటింగ్ మేనేజర్ శ్యామసుందర్రావు, ఇతర మేనేజర్లు సత్య శ్రీనివాస్, సత్యప్రసాద్ సంఘాల నేతలు చంద్రపాల్, రఘునాథరెడ్డి, రామాంజనేయులు, రెడ్డి భాస్కర్, అధికారులు రమేష్ బాబు, హరీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**- రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రాయచోటి, సూర్య వాస్తవం:** రాయచోటి నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంబేపల్లి మండలం, అంబేద్కర్ కాలనీ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మల్లెపల్లి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో నీటి సమస్య పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు. ముఖ్యంగా నీటి సమస్య అధికంగా ఉండడంతో చాలా గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రతి గ్రామంలో నూతనంగా బోరు వేసి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్డు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి సమస్య వీధిలైట్లు తదితర సమస్యలన్నీ పరిష్కరించి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, GSTIN : 37AAJF15233N1ZY, TEL: 7672042522.VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 (FOUNDER -N.ARIF ALI )